
# మన సంస్కృతి



చెప్యాల మలహాల్ రావు

PART - I

# PART - I



# మన సంస్కృతి

వేదాలు, మహాభారతం, పురాణాలు,
ఉపనిషత్తులు, పంచాంగం
సంక్షిప్తంగా

**డా.దాశరథి రంగాచార్యులు గారి ముందుమాటతో**


**చెప్యాల మలహాల్ రావు**
అడిషనల్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ (ప)
సైబరాబాద్, గచ్చిబౌలి, హైదరాబాద్.



**చెప్యాల మలహాల్ రావు**

అడిషనల్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్

(పరిపాలన) సైబరాబాద్.

# మన సంస్కృతి


| | | |
|---|---|---|
| సేకరణ | : | చెప్యాల మలహాల్ రావు<br>malhalrao@gmail.com |
| ప్రతులు | : | 1000 |
| ప్రథమ ముద్రణ | : | 2010 |
| వెల | : | 50 రూపాయలు |
| వీరి ఇతర గ్రంథాలు | : | 1. ఆణిముత్యాలు<br>2. జీవన కిరణాలు<br>3. Sense the essence |
| ప్రతులకు | : | నవోదయ బుక్ హౌస్, ఇంటి.నెం.3-3-859/1<br>ఆర్య సమాజ్ ముందు, కాచిగూడ,<br>హైదరాబాద్ - 500027<br>ఫోన్ నెం. 24652387, 55169585. |
| | : | విశాలాంధ్ర, పబ్లిషింగ్ హౌస్, 4-1-435,<br>బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్ -500 001.<br>ఫోన్.నెం. 040-24744580. |
| | : | శైలీ పబ్లికేషన్స్<br>స్టాల్.నెం.46, ప్లాట్ ఫామ్ నెం. 60,<br>యం.జి.బి.ఎస్, హైదరాబాద్<br>సెల్.నెం.98850-45360/ 99664-42038 |
| లే అవుట్ | : | కె. రాంచందర్ రావు |
| కవర్ డిజైన్ | : | కె. శ్రీనాథ్ రెడ్డి. |
| డిటిపి & టైప్ సెట్టింగ్<br>ముద్రణ | : | అమేజింగ్ గ్రాఫిక్స్,<br>లకడికాపూల్, హైదరాబాద్.<br>సెల్ : 9849658311 / 9849228791. |

# నా మనవి

గౌరవనీయులైన సాహితివేత్తలకు, ప్రియమైన తెలుగు పాఠకులకు, సహృదయులైన శ్రేయోభిలాషులకు పుస్తకం రూపు దిద్దుకోవడానికి సహకరించిన వారందరికి, పుస్తక విక్రేతలకు నా హృదయపూర్వక నమస్కారములు.

వేదమంటే జ్ఞానోపదేశమైన గ్రంథం అని చెప్పవచ్చు. వేదమనే పదం 'విద్' అనే దాతువు నుండి ఏర్పడినది. జ్ఞానమని ఈ ధాతువుకు అర్థం.

ఇప్పటికే అసంఖ్యాకమైన వేదవిజ్ఞానం నామరూపాలు లేకుండ కాలగర్భంలో కలిసిపోయింది. అక్కడక్కడ మిగిలి ఉన్న ఈ వేద విజ్ఞానాన్ని విస్తరింపచేసేవారు చాలా తక్కువ. ఇంతో అంతో వేద సంపదపై అభిమానం ఉండి తెలుసుకోవాలనుకునే సామాన్య ప్రజలకు వేదంలోని సారాంశం అంతగా అందుబాటులో లేదు. ఆంగ్లభాషా పరిచయం ఉన్న పాశ్చాత్యులు కాని, ఇతరులు కాని వైదిక సంస్కృతిని ఇతరులకు చాటడమనే ముసుగులో దాన్ని విమర్శించడానికే కంకణం కట్టుకున్నారు.

భారతీయ సంస్కృతికి, విజ్ఞానానికి, జీవన విధానానికి వేదాలు మూలాలని చెప్పేవాళ్లేకాని అందులో ఏమున్నదని తెల్సుకోవడం అంత సులువుకాదు. ప్రఖ్యాత దేవస్థానం ఐన భద్రాచలంలో 1992లో నేను పోలీస్ ఆఫీసరుగా పనిచేస్తున్నప్పుడు, అచట ఉన్న వేదపండితులద్వారా ఆ కోణంలో అనేక విషయాలను తెలుసుకొని, అనేక సంబంధిత పుస్తకాలను సేకరించి, చదివి అందులోని విషయాన్ని కొంతలో కొంతైన నా మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అలాంటి ఆసక్తి ఉన్న వారికి అందించాలనే భావనతో నేను 20 సంవత్సరాలక్రితమే ఈ పుస్తక వ్రాతప్రతిని అసంపూర్ణంగా తయారు చేసుకోవడం జరిగింది. ఈ మధ్య కాలంలో ఇంకొన్ని సంబంధిత పుస్తకాలద్వార సేకరించిన విషయాలను కలిపి నాకు తెలిసినంతలో పుస్తకానికి పూర్తి రూపం ఇవ్వడం జరిగింది.

ఈ పుస్తకములో వేదాలగురించి ఒక మేరకు అవగాహణ కల్పించుటకు మాత్రమే విషయాలను సంగ్రహంగా తీసుకోవడం జరిగింది, శ్లోకాలు వాటి లోతులగూర్చి ఎక్కువగా పోకుండా, అప్పటి దేశ, కాలమాన పరిస్థితులగురించి, సాంఘిక, ఆచార, వ్యవహారాలగురించి, స్థితి గతులగురించి అనగా వ్యవసాయము, వాణిజ్యము, విద్యావిధానము, వివాహ పద్ధతులు, రాజకీయ పరిస్థితులు, వైద్యం, విజ్ఞానం, గణితం, మతం,ఆచారాలు, ఆశ్రమాలగురించి ఎక్కువగా తెలియచేయడం జరిగింది.ఎందుకంటే ఎన్నో వేలసంవత్సరములక్రిందట మన పూర్వీకులు ఎలా ఉండే వారనే కుతూహలం, అందరిలోఉంటుందనే భావనతో అట్టి విషయాలపై వివరంగా వ్రాయడం జరిగింది.

వేదాన్ని అర్థం చేయుంచడానికి ప్రయాత్నించిన చాలా మందిలో మహోన్నత వ్యక్తి ఐన డా. దాశరథి రంగాచార్యులు ఒకరు. వీరు వేదాలను సులభ వచనంలో వ్రాసి సామాన్య జనులకు అందించడం విశేషం. వారిని నేను కోరగానే దయతో వారు నా ఈ పుస్తాకానికి వారి అమూల్యమైన ముందు మాటను వ్రాయడం నా అదృష్టంగా భావిస్తాను.

ఈ పుస్తకంలో ఋగ్వేద భాగంలోని విషయాలను ఎక్కువగాను, యజుర్వేద,సామ, అధర్వణ వేదాలలో తక్కువగాను, తీసుకోవడానికి కారణం చాలా విషయాలు కొద్దిపాటి భేదంతో ఇతర వేదాలలో పునరావృతం కావడమే. ఇక పంచమవేదమైన మహాభారతం కథ కూడ నేను 35 సంవత్సరములక్రితం సంగ్రహించుకొని వ్రాసుకున్న దానిని ఈ పుస్తకంలో పొందుపరిచాను. మరియు పురాణాలు, ఉపనిషత్తులు ఇతర విషయాలగూర్చి కూడ చాలా సంగ్రహంగా ఉటంకించడం జరిగినది.

మహాఋషులద్వారా ఆవిష్కరించిన వేదాలగూర్చి, వాటిని దర్శించిన అనేక మంది మహాఋషులు వ్రాసిన అనేక విషయాలగూర్చి ఇలా ఒక పుస్తకాన్ని తీసుకురావడం నాది దుస్సాహాసమే అవుతుందని నాకు తెలుసు, కాని నేను చేసిన ఈ ప్రయత్నం నా రచన కాదని వివిధ పుస్తకాలనుండి సేకరించిన

విషయాలను క్రోఢీకరించడం మాత్రమే జరిగిందని విన్నవించుకుంటున్నాను. అక్షర దోషములను గాని ఇతర దోషములను గాని మా దృష్టికి తెస్తే తరువాతి ముద్రణలో సవరించగలము.

ఇందులోని విషయాలలో ఏమైన తప్పులు దొర్లితే పెద్దమనస్సుతో క్షమించగలరు. ఎందుకంటే మహా విజ్ఞాన ఖనిని స్పష్టంగా చెప్పడం అంత సులువుకాదు, కాని మన పూర్వ అపూర్వ విజ్ఞానం ఎన్నో పుస్తకాల్లో ఉన్నా, సామాన్యులకు అందుబాటులో లేకపోవడం వలన వాటిని గూర్చి కొంత అవగాహన కల్పించడమే నా ఈ చిన్న ప్రయత్నం.

**చెప్యాల మలహాల్ రావు**
అడిషనల్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్
(పరిపాలన) సైబరాబాద్.

అడ్రస్ : ప్లాట్ నెం. 34, భావన ఎన్‌క్లేవ్,
ఫేస్ III, సెంటర్ పాయింట్ హెూటల్ దగ్గర,
బోయిన్ పల్లి, సికింద్రబాద్, హైదరాబాద్,
ఆంధ్రప్రదేశ్, ఇండియా - 500011
సెల్. నెం. 96180 59635
ఫోన్. నెం. 040-27750466

# అపారం

భారత సాహిత్యం, శాస్త్రం, జ్ఞానం, విజ్ఞానం, సుజ్ఞానం, సంప్రదాయాలు, ఆచారాలు, అపారములు. అవి సముద్రం, ఆకాశం కన్నా ఏ మాత్రం తగ్గనివి.

వీటిని అన్నిటిని చదివిన వారు కాని, అర్థం చేసుకున్నవారు కాని, వివరించిన వారు కాని, వినిపించినవారు కాని అరుదు.

అయితే భారతీయులముగా కొన్ని విషయాలను తెలుసు కొనవలసిన అవసరం మనకు ఉన్నది. వాటిని తెలియపరచడానికి మలహల్ రావు గారు ప్రయత్నించారు. ఇది మంచి ప్రయత్నం. వీటిని చదివి ప్రయోజనం పొందగలరని ఆశిస్తున్నాను.

**డా. దాశరథి రంగాచార్యులు,**
విరోధి, మాఘ, కృష్ణచవితి,
తేది. 02-02-2010,
మంగళవారం,
సా.గం॥ 5.30 ని.లు.

**ఎ. జయశంకర్**

M.A.(Eng.Litt), M.A. (Pol.Sci), M.A. (History)
LL.B., B.E.d., CCJ & MC
ADVOCATE

Ph: 0870-2546683(O), Cell: 9346312988
Flat No. 310, Shubhadarshini Residency.
Nayeemnagar, HANAMKONDA - 506 009.

మిత్రులు మల్‌హాల్ రావు గారి దృష్టి సాహిత్యం వైపు మళ్ళింది. ఒక దాని తర్వాత ఒకటి పుస్తకాలు వెలువరిస్తున్నారు. యిది ముచ్చటగా మూడవగా ప్రయత్నంగా ఉంది.

అయితే ఈ తడవ పుస్తక శీర్షికే నన్ను భయపెట్టింది.మన సంస్కృతి. నేనేదో జీవికకు ఉపయోగపడే విద్య మాత్రమే నేర్చుకొని తద్వారా జీవితం - సంసారం సాగిస్తున్న వాణ్ణి. అంత లోతుగా సంస్కృతిలోకి ప్రవేశించటం నావల్ల అయ్యే పనికాదు. యిలాంటి పుస్తకాలపై అభిప్రాయం చెప్పటానికి భక్తీ, జ్ఞానం ఉన్న వాళ్ళు కావాలి.నాలో ఈ రెంటికీ కొరతే. పైగా పుస్తకంలోని మొదటి వాక్యమే " భగవంతుడావిష్కరించిన నిత్యసత్యాలు వేదాలు" అని. యిది నాకు కొరుకుడు పడని వాక్యం. అవి వేదాలైనా, బైబిల్ అయినా, ఖురాన్ అయిన మరే గ్రంథమయిన మానవ కృతులే అని, మనుషులు తప్ప మరెవరూ చేసే అవకాశమే లేదనే నా నమ్మకం పూర్తిగా వ్యక్తిగతం.

యిక్కడ Bacon మహనీయుడు మరోలా అన్నాడు.

"A little Philosophy inclineth man's mind to atheism but depth in philosophy bringeth men's mind about to religion".

యిక పుస్తక విషయానికొస్తే ఓసారి సంస్కృతి మూలాల్లోకి వెళితే అంత సులభంగా బయటకి రాలేం. ఓ చోట (6వ పేజీలో) ఋగ్వేద సంహిత హిందూ ధార్మిక ఆధ్యాత్మిక భావనలకు హిందూ సమాజానికి ఉపయోగ పడిందన్నారు. ఐతే అదే సమాజాన్ని- వర్ణ ధర్మాన్ని క్షుణ్ణంగా పరిశీలించి రాసినట్లు కనపడుతుంది పుస్తకం.

"ఆనాడు కూడా జూదాలాడి సర్వస్వం కోల్పోయి బాధపడేవారుండేవారు". (9వ పేజి) చాలా సహజమైన వివరణ 16వ పేజీలో వర్ణభేదం ఉండ కూడదన్నారు. "వర్ణభేదములెల్ల కల్లై - ఎల్లలోకములొక్క ఇల్లై" అనేరాయ ప్రోలు కలే అది.

మల్హాల్ రావు గారి ప్రయత్నం శ్రమ ప్రశంసనీయం. వేదాలు, వేదాంగాలు. ఉపవేదాలు, దేవతలు, ఋషులు, మతం, మరణానంతర స్థితి - స్వర్గం నరకాలు - లాంటి ఎన్నింటినో స్పృశించారు.

యజుస్సంహిత, అధర్వణ సంహితలవివరణ బాగుంది. సంహిత విభాగాలు, అధ్యాయాలు, మంత్ర ఖండికలు వివరంగా చూపారు. కాలనిర్ణయం- మన ప్రాచీన సైన్స్ గ్రంథాలు చాలా శ్రమకోర్చి సేకరించిన పనులు. మహాభారత కథ సూక్ష్మంలో మోక్షంలా వివరించారు.

చివరగా మహాభారత వంశస్వరూపం, పురాణాలు, వాటి సందేశాలు, ఉపనిషత్తులవివరణకో పంచాంగం, కాలచక్రం - కల్పకాలసిద్ధాంతం- వారి జ్ఞాన తృష్ణకు నిదర్శనంగా భావిస్తాను.

వీరు మరింత మంచిగా, ఆరోగ్యంగా, బుద్ధి, మనోబలాలతో, ధర్మరాజు చెప్పినట్లు " సత్యం మాతా పితా జ్ఞానం, దర్మోభ్రాతా, దయా సఖా-శాంతి పత్ని, క్షమా పుత్రీ" అన్న బాంధవ్యాలతో, శ్రీశ్రీ చెప్పినట్లు - "ప్రంపంచాబ్జపు తెల్లరేకై పల్లవించాలని కోరుకుంటూ" నాకు తెలియని అనేక విషయాలు చదివింప జేసినందుకు అభిప్రాయం తెలుపగోరనందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ఏరుకొండు జయశంకర్.

# ప్రవేశిక


| | పేజీలు |
|---|---|
| 1 వేదం | 1 |
| అ) ఋగ్వేదం | 4 |
| ఆ) యజుర్వేదం | 25 |
| (కృష్ణ యజుస్సంహిత, శుక్లయజుస్సంహిత) | |
| ఇ) సామవేదం | 42 |
| ఈ)అథర్వణవేదం | 47 |
| ఉ) విదేశీయులవేద పరిశీలన | 53 |
| ఊ) కాలం | 55 |
| 2 మన ప్రాచీన సైన్సు గ్రంథాలు | 57 |
| 3. పంచమవేదమైన మహాభారత సంక్షిప్త గాథ | 60 |
| అ) మహాభారత వంశ స్వరూపం | 91 |
| 4. పురాణాలు (18) | 96 |
| 5. ఉపనిషత్తులు (108) | 99 |
| 6. పంచాంగం | 101 |
| 7. గ్రహములు - తిథులు | 105 |
| 8. కాలమాన చక్రము-దిక్కులు | 107 |
| 9. కల్పకాల సిద్ధాంతం | 109 |

# వేదం

చరిత్రకందని కాలంలో దివ్యజ్ఞాన సంపన్నులు, మహిమాన్వితులైన మహాఋషులద్వార భగవంతుడావిష్కరించిన నిత్య సత్యాలే వేదాలు. వేదమనే పునాదిపైనే కాలం గడిచిన కొలది ఎన్నో ధర్మసిద్ధాంతాలు వెలిశాయి. కనుకనే సమస్త సాహిత్యానికి, ధర్మానికి, సంస్కృతికి వేదం మూలాధారమని భారతీయులవిశ్వాసం.

భూత - భవిష్యత్ వర్తమానకాలాల్లో తిరుగులేని సత్యాలను ఆవిష్కరించిన, దివ్య మైన జ్ఞానరాశి వేదం. ముల్లోకాలకు యోగక్షేమాలను కలిగించి, సమాజానికి చక్కని విజ్ఞానాన్ని ,శాంతిని అందించే ఉత్తమ గ్రంథ సముదాయమే వేదం.

**వేదపద నిర్వచనం:**

వేదమనే పదం విద్ అనే ధాతువునించి ఏర్పడింది. జ్ఞానమని ఈ ధాతువుకు అర్థం. ఇంకా ఇతర ధాతువులనుంచి కూడా ఈ పదనిష్పత్తిని చెబుతున్నారు. పై ధాతువు ద్వారా వేద మంటే జ్ఞానోపదేశకరమైన గ్రంథమని చెప్పవచ్చు.

వేదం మొదట్లో ఋక్కులు, యజస్సులు, సామలు అన్నీ కలసిపోయి ఒక వేదరాశిగా ఉండేది. తర్వాత వ్యాసుడు ఆ సమ్మిశ్రమాన్ని విడదీసి 1. ఋక్కులన్నింటిని కూర్చి **ఋక్సంహితను**, 2.యజస్సలకూర్పుతో **యజస్సంహితను**, 3.సామలన్నింటిని కల్పి **సామసంహితను**, 4.అదర్వ మంత్రాలన్ని ఒకేచోట చేర్చి **అధర్వసంహితను** తయారు చేశారు.

1. ఋగ్వేద సంహిత దేవతలగుణగణాలను స్తుతిస్తుంది.
2. యజుర్వేద సంహిత వివిధ యజ్ఞయాగాది విధానాలను నిర్దేశిస్తుంది.
3. సామవేద సంహిత దేవతలను ప్రసన్నులను చేయు గానవిధిని నిర్ణయిస్తుంది.
4. అధర్వ వేద సంహిత బ్రహ్మజ్ఞాన సంహితగా అనేకానేక లౌకిక విషయాలను వివరిస్తుంది.

**వేదాంగాలు:**

అతి గంభీరమైంది వేదం, దానిని సరిగ్గా అర్థం చేసుకోవడానికి ఏర్పడినవి వేదాంగాలు. ఈ అంగాలఅర్థం తెలియనిదే వేదాలు అర్థం కావు.

| | | |
|---|---|---|
| 1. శిక్ష | : | వేదం లోని ఆకారాది వర్ణాలను తెలియచేస్తాయి. |
| 2. కల్పం (కల్పసూత్రాలు) | : | యజ్ఞయాగాదులప్రయోగాల్ని వివరిస్తాయి (8 గ్రంథాలు అందుబాటులో ఉన్నాయి) |
| 3. వ్యాకరణం | : | పద స్వరూపాన్ని స్పష్టంగా చెబుతాయి. |
| 4. నిరుక్తం | : | పృథ్వి మొదలగు లోకాలు, దిక్కులు, కాలాలు, మనుష్యులు వారి అవయవాలు మొదలగు శబ్దాలు వివరించబడ్డాయి. |
| 5. ఛందస్సు | : | గాయత్రి మొదలగు ఛందస్సులజ్ఞానం ఛంద శాస్త్ర పరిచయం లేనిదే కలగదు. |
| 6. జోతిష్యం | : | వేదాల్లో ప్రత్యేక కాలంలో చేయవలసిన యాగాలున్నాయి. జ్యోతిష్య శాస్త్ర జ్ఞానం లేనిదే ఏ యజ్ఞం ఎప్పడు చేయాలో సరిగా నిర్ణయించుకోవడం కుదరదు. |

**ప్రాతిశాఖ్యలు:**

ఇవి వేద రక్షణకు ఏర్పడ్డాయి. స్వరోచ్చారణ పద్ధతులు,పదవిభాగ నియమాలు, శబ్దవ్యుత్పత్తులు, నిర్వచనాలు తెలుపుతాయి అనేక ప్రాతిశాఖ్యలు నశించిపోగా 5 మాత్రం ప్రస్తుతం మిగిలాయి.

1. ఋక్ప్రాతిశాఖ్యమ్
2. తైత్తిరీయప్రాతిశాఖ్యమ్
3. శుక్లయజుఃప్రాతిశాఖ్యమ్
4. సామప్రాతిశాఖ్యమ్
5. అధర్వప్రాతిశాఖ్యమ్

**అనుక్రమణిలు :**

ఈ గ్రంథాలు వేదాలస్వరూపం ఉన్నది ఉన్నట్లుగా కాపాడటానికి ఉపయోగ పడతాయి. వేదాలన్ని తెల్సుకోవడానికి ఉపయోగ పడతాయి. అంతేకాకుండ ఇవి వేదార్థాన్ని తెలుసుకోవడానికి కూడ ఉపయోగపడతాయి. మహా ఋషులైన శౌనక మహర్షి, కాత్యాయనుడు ఇవి వ్రాశారు.

**వేద భాష్యాలు భాష్యకారులు :**

చరిత్ర కందని కాలం నుంచి పండితులు వేదార్థం గూర్చి ఇవి వ్రాసారు, ఎన్నో కాలగర్భంలో కలసి పోగా, ఇప్పటి వరకు 25 మంది భాష్యకారులున్నట్లు తెలుస్తుంది.

**వేదానికి కాలనిర్ణయం చేయవచ్చా ?**

మానవులరచనలకు కాలనిర్ణయం చేయవచ్చు. కాని అపౌరుషేయాలు, నిత్యసత్యాలు,భగవంతుని విశ్వాసరూపాలైన వేదాలకు కాలనిర్ణయం చేయ బూనడం హాస్యాస్పదం. కనుక వేదాలు అనాదులు, అనంతాలు, నిత్యాలు, అని వైదికులదృఢ విశ్వాసం. కొందరు పాశ్చాత్యులు, వారి అనుయాయులైన భారతీయులు వేదాలకు కాలనిర్ణయం చేయడానికి ఉపక్రమించారు. వారి ఊహలు అందరికీ అంగీకార యోగ్యాలు కాకపోయినా, వారు పడిన శ్రమ మాత్రం అసాధారణమైందని చెప్పక తప్పదు.

మాక్స్‌ముల్లర్ క్రి.పూ 1200 సం॥ లకు ముందు వేదాలు ఏర్పడినాయన్నాడు.ఇంకొందరు 3,000 సం॥ లకు ముందని అన్నారు. బాలగంగాధర తిలక్ క్రిపూ 4,000 సం॥ లకు ముందు వేదాలు ఏర్పడినట్లు అభిప్రాయపడ్డాడు. క్రి.పూ 7,000 సం॥ నాటివి వేదాలని ఇతర పండితులన్నారు.

అవినాశ చంద్రదాసు క్రిపూ 25,000 సం॥ లనుంచి 75,000 సం॥ మధ్య వేదనిర్మాణ కాలమని నిశ్చయించాడు. సనాతనధర్మ పరాయణులు, ఈ నిర్ణయాలను వేటిని అంగీకరించరు.వారి దృష్టిలో ఇవి ఒకప్పడేర్పడ్డవి కావు. ఆవిర్భవిస్తూ, అంతర్ధానాన్ని పొందుతూ, మళ్ళీ ఆవిర్భవిస్తూ ఉండే నిత్యమైన శబ్దరాశి ఇది.

# ఋక్సంహిత
## (ఋగ్వేదం)

**ఋక్ అంటే ఏమిటి ?**

శాఖోపశాఖలుగా విస్తరించిన వైదిక, లౌకిక వాఙ్మయమహా వృక్షానికి భీజభూతమైంది ఋగ్వేదం. దేని చేత దేవత స్తుతింపబడుతుందో అది ఋక్ అనడం వల్ల ఋక్ శబ్ధానికి " స్తుతి " అని అర్థం. ఋచ = స్తుతౌ అనే ధాతువు నుంచి ఈ శబ్ధం ఏర్పడింది. ఆయా యజ్ఞాల నిర్వహణ కోసం ఏర్పడిన ఈ ఋక్కులన్నీ ఒక్కచోట కూర్చ బడ్డాయి. ఈ ఋక్కులకూర్పునే ఋక్సంహిత అంటారు. ఋక్ అంటే దేవతలనుద్దేశించి చేసే ప్రార్థన అని అర్థం.

**దేశం :**

చారిత్రికులఅభిప్రాయం ప్రకారం ఈ ఋక్సంహిత సింధు నదీతీరంలో ఈనాడు పంజాబ్ అని పిలవబడే పంచాపజనపదంలో ప్రాదుర్భవించింది.

**విషయం :**

ఇందులో విశ్వోత్పత్తిరహస్యం ఎంతో రమణీయంగా వర్ణింపబడింది. జీవులసముత్పత్తి, వారి బంధమోక్షాలు, ప్రకృతిరహస్యాలు, ఆయా దేవతలస్తుతులు మొ॥ విషయాలెన్నో ఈ వేదంలో ఉన్నాయి. ఆకాశయానం (1.116.3), రాజధర్మం (10.125.3-4), లోకహితంకోసం చేపట్టవలసిన ఏకపత్నీ వ్రతం, వివాహబంధం యొక్క వైశిష్ట్యం, స్త్రీ గౌరవం, ఆశ్రమవ్యవస్థ, పునర్జన్మ, ఆయుర్వేద విజ్ఞానం మొ॥ అనేక విషయాలు ఋక్సంహితలో ప్రధానంగా వర్ణింపబడ్డాయి.

**పరిశోధన - ప్రచురణ**

పాశ్చాత్యులెందరో వేదాలనర్థంచేసుకోవాలని అద్వితీయమైన పరిశ్రమచేశారు. భారతీయధర్మాన్ని, తత్త్వాన్ని అవగాహణ చేసుకోవడానికి వారెంతో శ్రద్ధను ప్రదర్శించారు. అది నిర్వ్యాజమైన శ్రద్ధకాదని భారతీయులు అనుమానించకపోలేదు. అయినా వారు వేదవాఙ్మయాన్ని వెలుగులోకి తీసుకొనిరావడానికి చేసిన శ్రమ అభినందించదగినది.

మొట్టమొదట 1838లో ఫ్రెడ్రిక్ రోజెన్ (Friedrich Rosen) అనే పాశ్చాత్యపండితుడు వైదికపరిశోధన మొదలు పెట్టాడు. తరువాత ఫ్రెంచిపండితుడు యుగేనె బర్నాఫ్ (Eugene Burnouf) యూరపులో

వైదికవాఙ్మయాధ్యయనానికి పునాదులువేశాడు. ఎఫ్.మాక్స్ ముల్లర్ (F.Maxmuller) ఇతని శిష్యుడే. మాక్స్ ముల్లర్ 1849-1875 సం॥ మధ్య సాయణభాష్యంతో ఋగ్వేదాన్ని మొదట ప్రకటించాడు. 1861-1863 మధ్యలో టి.హెచ్. గ్రిఫిత్ సంపూర్ణంగా ఋగ్వేదాన్ని ప్రకటించాడు.

**ఉపవేదం:**

ఋగ్వేదానికి ఆయుర్వేదం ఉపవేదం. దీనికి

| | | |
|---|---|---|
| 1. శల్య | 2. శాలాక్య | 3. కాయాచికిత్స |
| 4. భూతవిద్య | 5. కౌమార భృత్య | 6. ఆగద |
| 7. రసాయన | 8. వాజీకరణాలనే | |

పేరుతో ఎనిమిది అంగాలున్నాయి.

**మొత్తం శాఖలు:**

ఋగ్వేదానికి మొత్తం 21 శాఖలుండేవని మహాభాష్యకారుడైన పతంజలిమాట. వాటిల్లో శాకల, బాష్కల, అశ్వలాయన, శాంఖాయన, మాండుకేయాలని ఐదు శాఖలు అతి ప్రధానామైనవి.

ప్రధానమైన ఈ శాఖలకు కొన్ని ఉపశాఖలున్నాయి. అందులో శాకలశాఖకు : 1.ముద్గల2.గాలవ 3.శాలీయ 4.వాత్స్య 5.శైశిరశాఖలు ఉపశాఖలు.

బాష్కలశాఖకు : 1.బౌద్ధ 2.అగ్నిమాఠర 3.పరాశర 4.జాతూకర్ణ్యశాఖలు ఉపశాఖలు. ఇలా ఇతర శాఖలకు కూడ ఉపశాఖలు ఉన్నాయి.

**దొరకుతున్న శాఖలు:**

ప్రస్తుతం మనకు దొరుకుతున్న శాఖలు శాకల బాష్కలశాఖలనేవి రెండు. మొత్తం మీద ఋగ్వేదానికి ఏర్పడిన ఐదు శాఖల్లోను ప్రస్తుతం దొరుకుతున్న శాకలపాఠం అన్ని విధాలసరైందని పండితులందరి విశ్వాసం.

**మండల విభాగం:**

ఋక్సంహిత మొదట, పదిమండలాలుగ విభజింపబడింది. ప్రతిమండలంలోను సూక్తవిభాగం ఉన్నది. మొత్తం పదిమండలాల్లోను 1017 సూక్తాలున్నాయి. అవి కాక ఎనిమిదవ మండలంలో పదకొండు వాలఖిల్యసూక్తాలు ఖిలసూక్తాలుగ గుర్తింపడ్డాయి.

వాటితో కలిసి 1028 సూక్తాలు ఈ సంహితలో ఉన్నాయి. మొత్తం 1028 సూక్తాలలోను 10,552 ఋక్కులున్నాయి.

| మండలాలు | మండలవిభాగం సూక్తసంఖ్య | ఋక్కులు |
|---|---|---|
| 1 | 181 | 2006 |
| 2 | 43 | 429 |
| 3 | 62 | 617 |
| 4 | 58 | 589 |
| 5 | 87 | 727 |
| 6 | 75 | 765 |
| 7 | 104 | 842 |
| 8 | 92 | 1636 |
| 9 | 114 | 1108 |
| 10 | 191 | 1754 |
| మొత్తం | 1017 | 10472 |
| వాలఖిల్యసూక్తాలు | 11 | 86 |
| మొత్తం | 1028 | 10,552 |

**మంత్రద్రష్టలగు మహర్షులు:**

శబ్దాత్మకమైన పరబ్రహ్మస్వరూపం నిత్యమైంది.దీనికి ఆదికాని, అంతంకాని లేదు.పరమాత్మ ఉచ్ఛ్వాస నిశ్వాస రూపాలే వేదాలని పెద్దలు చెబుతారు. మన ఇంద్రియాలకు గోచరించే సత్యాలు అత్యల్పమైనవి. తపస్సంపన్నులైన మహర్షులు ఇంద్రియాలకు గోచరించని వస్తువులనుకూడ సమాధిదశను పొంది తెలుసుకోగలిగారు. అలా వారు ఋజు ప్రవృత్తి కలవారై నిర్మలాంత:కరణాలతో కనుగొన్న జ్ఞానఖండికలే ఈ వేదమంత్రాలు. వారు మంత్రాలను రచించలేదు అనంతవిశ్వంలో భగవంతుని ఊపిరిగా సంచరిస్తున్న శబ్దతరంగాలను తమ శక్తితో పసికట్టి, వాటిని తరతరాలకు లోకకళ్యాణం కలగడం కోసం మనకందించారు. అందుకే వారు సామాన్యులుగాని, కేవలం ఋషులుగాని కారు. అసామాన్యులు, మంత్రదర్శనం చేయజాలిన మహామహిమగలమహర్షులు. భగవంతుని ప్రేరణ వల్లనే ఈ వేదవాక్కులు వారి హృదయాల్లో ప్రవేశించినాయని ఋగ్వేదం చెబుతోంది.

మొత్తం ఈ ఋక్సంహితను సుమారు 403 మంది మహార్షులు దర్శించారు వారికి సంబంధించిన విశేషాలు మనకు సంహితలలో ఎక్కువగా తెలియవు. ఇతిహాసపురాణాలలో వారి ప్రసిద్ధిని దృష్టిలో పెట్టుకొని, ఎక్కువమంత్రాలను దర్శించిన మహార్షులక్రమంలో ముఖ్యులైన కొంతమంది పేర్లు ఇవి.

| | | |
|---|---|---|
| 1. వసిష్ఠుడు | 2. భరద్వాజుడు | 3. విశ్వామిత్రుడు |
| 4. వామదేవుడు | 5. గృత్సమదుడు | 6. దీర్ఘతముడు |
| 7. అగస్త్యుడు | 8. గోతముడు | |

**1. వసిష్ఠుడు :**

ఋక్సంహితలో గలసూక్తాలలో ఎక్కువ సూక్తాలను దర్శించిన మహర్షి వసిష్ఠుడు. 104 సూక్తాలను ఈ మహనీయుడు దర్శించినట్లు మనకు సంహితద్వారా తెలుస్తున్నది.

**2. భరద్వాజుడు :**

మహాతపస్వియైన భరద్వాజుడు ఈ సంహితలో 59 సూక్తాలను దర్శించాడు. భరద్వాజుడనే పేరుతో మన ఇతిహాసపురాణాలలో ఏడుగురు వ్యక్తులు కనబడుతున్నారు.

**3. విశ్వామిత్రుడు :**

ఋక్సంహితలో 46 సూక్తాలను, ఇంకా కొన్ని మంత్రాలను దర్శించిన మహానీయుడీతడు. కుశుని మనుమడైన గాధి కుమారుడు విశ్వామిత్రుడు. ఋచీకుని భార్య సత్యవతి ఇతని సోదరి. ఇతడు కాన్యకుబ్జ (కనూజ్) దేశాధిపతి.తర్వాత తపస్సుచేసి మొదట రాజర్షియై తరువాత బ్రహ్మర్షియైనాడు.

**దేవతలు :**

ఋగ్వేదం అంటేనే దేవతాస్తుతిపరాలైన మంత్రాలసమూహం అని అర్థం. కాబట్టి ఋగ్వేదంలో ప్రధానవిషయం దేవతాస్తుతి అని వేరే చెప్పనక్కరలేదు. ఋగ్వేదంలో అనేక దేవతలు స్తుతింపబడ్డారు. అందులో ముఖ్యమైన వాళ్లు ముప్షై ముగ్గురని విమర్శకులఅభిప్రాయం. దేవతలలో ముఖ్యులైన వారి పేర్లు ఇవి.

| | | |
|---|---|---|
| 1. ఇంద్రుడు | 2. అగ్ని | 3. సోముడు |
| 4. అశ్వినీ దేవతలు | 5. మరుత్తులు | 6. వరుణుడు |
| 7. ఉషస్సు | 8. సూర్యుడు | 9. సవిత |
| 10. పూష | 11. విష్ణువు | 12. బృహస్పతి |
| 13. రుద్రుడు | 14. యముడు | 15. ద్యావాపృథువులు |

**1. ఇంద్రుడు :**

ఋగ్వేదంలో కీర్తించబడ్డ దేవతలలో ఇంద్రునిది అగ్రస్థానం. సుమారు 250 సూక్తాలలో ప్రత్యేకంగాను, 50 సూక్తాలలో మిగతా దేవతలతోను ఇతడు వర్ణించబడ్డాడు.

**2. అగ్ని :**

ఋగ్వేద దేవతలలో అగ్నికున్న స్థానం విశిష్టమైంది ఋగ్వేదం అగ్నిసూక్తంతోనే ప్రారంభమౌతున్నది. మొత్తంమీద ఇంద్రుని తర్వాత ఎక్కువగా స్తుతించబడే దేవత ఇతడే, ఇతనిని స్తుతించే సూక్తాలసంఖ్య 200. పవిత్రతకు, శక్తికి, తేజస్సుకు అగ్నికాణాచి.

**విష్ణువు :**

ఋగ్వేదదేవతలలో అప్రధానుడుగా పరిగణించబడినప్పటికి పురాణేతిహాసాలలో త్రిమూర్తులలో ఒకడుగా వన్నెకెక్కినవాడు విష్ణువు.

**రుద్రుడు :**

విష్ణువులాగా ఋగ్వేదంలో సామాన్యదేవతగా పరిగణించబడి, పురాణేతిహాసాలలో 'శివుడు' గాను, త్రిమూర్తులలో ఒకడుగాను, కీర్తించబడినవాడు రుద్రుడు.

**వైశిష్ట్యం :**

ఋగ్వేదం చాలా ప్రాచీనం, విస్తీర్ణమైన విజ్ఞానానికి మూలగ్రంథం కావడంవల్ల సామవేదానికి (95 శాతం) యజుర్వేదానికి (25 శాతం) అథర్వ వేదానికి (20 శాతం) కూడా ముఖ్యమైన ఆధారం కాగలిగింది.

సంసారసాగరాన్ని దాటి, ఇంద్రియనిగ్రహంతో అతీంద్రియ జ్ఞానాన్ని పొంది, ద్రష్టలైనమహర్షులు భగవదను గ్రహంవల్ల అను భూతిని పొంది ఉచ్చరించినవే

మంత్రరూపంలో ఉన్న ఈ స్తుతులని, ఆ పరమపురుషుని ప్రభావాన్ని లోకానికి తెలియజేయడానికే ఋగ్వేదసంస్కృతి యజ్ఞవ్యవస్థను ప్రవేశపెట్టింది. విశ్వమానవ కల్యాణంకోసం ఆత్మసమర్పణం చేసుకోవడమే యజ్ఞభావనలోని ప్రధానతాత్పర్యం.అహివృత్రుడు ఇంద్రుని చేత చంపబడటం అనే సాంకేతికసంఘటన ఒక జీవిపై ఇంకోజీవి ఆధిక్యతను తెలియ జేస్తున్నది. అగ్నిహోత్రయాగం చేసినవాడు తనలోని లోభం, దురాశ మొ॥ దుర్గుణాలను అణచి, మోహాన్ని, కోపాన్ని తగ్గించుకుంటాడు. యాగశాలలో చేరిన ప్రజలందరు పరస్పర సహకార భావాన్ని పెంచు కోవాలని ఉపదేశించడమే ఈ యజ్ఞప్రక్రియ ప్రధానోద్ధేశ్యం. తమలో అంతర్యామిగా ఉన్న భగవంతుని తెలుసు కోవడం ద్వారా అందరు తప్పక ఒకటౌతారనే సత్యాన్ని ప్రతివారు ఈ యజ్ఞంవల్ల తెలుసుకో కలుగుతారు.

ఋగ్వేదసంహిత కేవలం హింధూ ధార్మిక, ఆధ్యాత్మిక భావనలకే ఉపకారం చేయలేదు. హిందూ సమాజ నిర్మాణానికి కూడా ఎంతో ఉపకరించింది. ఋగ్వేదసంహితలో వర్ణింపబడ్డ సాంఘీక జీవన విధానాన్ని అర్థం చేసుకోకుండా ఈనాటి సమాజాన్ని అర్థం చేసుకోవడం సాధ్యంకాని విషయం. ఎందువల్లనంటే ప్రజలవలంబించే అనేక వృత్తులు (వ్యవసాయం, చేనేత, పశు రక్షణ, నౌకానిర్మాణం మొదలగునవి) పితృప్రధానమైన కుటుంబవ్యవస్థ, స్త్రీ పురుషులసమానత్వం, శ్రమపడటంలోని గౌరవం కళాపోషణ, సుస్థిర సమాజనిర్మాణం (10-173-5) ఉన్నత భావనలతో, ఆచరణలతో దౌర్భాగ్యాన్ని, దారిద్ర్యాన్ని నిర్మూలించడం (10-155-1 ) ఈ లక్షణాలే ఆనాటి సంఘంలో అడుగడుగున కనబడతాయి. ఈ లక్షణాలు ఈనాటి హిందూ సమాజానికి కూడా అవసరమైనవి కావా?

ఋగ్వేదసాహిత్యం హిందూ ధర్మానికి, వేదాంతానికి, ధర్మశాస్త్రానికి, కళలకు, భౌతికశాస్త్రా లకు, సామాజిక సంస్థలకు మూలాధారమైన ఒక నీటి బుగ్గలాంటిది. హిందూ ధర్మంలో ఋగ్వేదం ఒక సజీవమైన వారసత్వం. పునర్నిర్మితమైన వైదిక ధర్మమే హిందూ ధర్మం. ఋగ్వేదంలోని ముఖ్యసిద్ధాంతాలు అంతరించిపోలేదు. సనాతన ధర్మాన్ని నిలబెట్టిన ఇతిహాస పురాణాల్లో ఆగమాల్లో, ఇతర మతాల్లో, ధర్మ వేదాంత గ్రంథాల్లో తగిన ప్రమాణంలో అవి భద్రపరచబడ్డాయి. కాబట్టి ప్రాచీన - ఆధునిక

విజ్ఞానాలమేలుకలయికతో నవభారత సౌధనిర్మాణానికి ఉపయోగించే పునాదిని ఋగ్వేదసాహిత్యం మనలో తప్పక వేస్తుందని ఆశించడంలో తప్పేముంది?

**మతం - తత్వం:**

ప్రతి వేదంలోను సంహిత, బ్రాహ్మణం, ఆరణ్యకం అనే భాగాలున్నాయి. వీటికి కర్మకాండ అని కూడా వ్యవహారమున్నది. యజ్ఞయాగాద్యాచరణానికి సంబంధించిన విషయాలను తెలపడం వల్ల కర్మకాండమని ఈ భాగానికి పేరు సార్థకమౌతున్నది. ఇదిగాక ఆధ్యాత్మిక విషయాలను తెలిపే భాగం కూడా ఉన్నది. దీనికి ఉపనిషత్తు (రహస్యం) అని పేరు. వేదాలకు చివర రావడంచేత దీనికి 'వేదాంతం' అని కూడా పేరు.

**మతం:**

ఋగ్వేదంలో ముఖ్యంగా అనేక దేవతలను గూర్చిన ప్రార్థనలు ఉన్నాయని ముందే తెలుసుకున్నాం. అందువల్ల ఋగ్వేదం ఎందరో దేవతలను ప్రతిపాదిస్తుందనుకోకూడదు. అగ్ని, వరుణుడు, ఇంద్రుడు, సూర్యుడు, ఉషస్సు, రుద్రుడు మొ॥ దేవతలరూపంలో పరమాత్ముడు ఆయా ఋషులకు దర్శనమిచ్చాడని మాత్రమే తాత్పర్యం. 'ఏకం సద్ విప్రా బహుధా వదన్తి' (ఋ.సం.1-164 ) 'తత్త్వమొక్కటే. కాని విజ్ఞులు దాన్ని అగ్ని, యముడు, వరుణుడు, వాయువు అనే విభిన్న నామాలతో పిలుస్తారు'. అని ఋగ్వేదమే ప్రతిపాదిస్తున్నది.

ఋగ్వేదంలో చెప్పబడింది అద్వైతమా? ద్వైతమా? విశిష్టాద్వైతమా? అనే ప్రశ్నకు తావులేదు. ఈ మతాలకు ప్రోద్బలకాలైన అంశాలు వేదాంతాలని చెప్పబడే ఉషనిషత్తుల్లో ప్రధానంగా గోచరిస్తున్నాయి కాని వీటికి మూలాలని చెప్పదగిన 'బ్రహ్మ' 'ఆత్మ' 'కర్మ' మొ॥ భావనలు ఋగ్వేదంలో ఉన్నాయని చెప్పక తప్పదు. 'బ్రహ్మ' (నపుంసకలింగశబ్ధం) అనే పదం ఋగ్వేదంలో తరచుగా 'మంత్రం' ప్రార్థన అనే అర్థాలలో ప్రయుక్తమైంది. మంత్రాలలో ఉన్న ప్రభావమే క్రమంగా విశ్వప్రపంచానికి 'ఆత్మ' అనే భావానికి దారితీసిందని చెప్పవచ్చు. 'ఆత్మ' అనే పదం ఋగ్వేదంలో ప్రాణం, వాయువు, ఇప్పడు ప్రసిద్ధమైన ఆత్మ అనే అర్థాలలో ఉపయోగించ బడింది. 'మాయ' అనే పదం 'అద్భుత'శక్తి అనే అర్థంలో వాడబడింది. అలాగే 'కర్మ' అనే పదం పని 'యాగాదిక్రియ' అనే అర్థాలలో

వాడబడింది. కాని, 'కర్మఫలం' అనే అర్థం ఎక్కడా లేదు. 'ఇష్టాపుర్తం' (10-14-8) అనే శబ్దానికి 'మనం ఈ జన్మలో చేసిన యజ్ఞ దానాది క్రియలకు, ముందు జన్మలో కలుగబోయే ఫలం' అనే అర్థం మాత్రం ఉంది. ఇదే కర్మసిద్ధాంతానికి సూచకమని చెప్పవచ్చు . 'పునర్జన్మ' అనే పదం 'సంసారంలో తిరిగి పుట్టడం' అనే అర్థంలో ఉపయోగించబడలేదని చెప్పవచ్చు. కాని ఉషస్సును ఉద్ధేశించిన సూక్తంలో 'పున:పునర్జాయమానా' అనీ ( 1-92-10) చంద్రుని గురించి చెప్పేచోట 'నవో నవో జాయమాన:' (10-85-19) అనీ ప్రయోగాలు ఉన్నాయి. ఈ పదాలే తరువాతి కాలంలో 'పునర్జన్మ' అనే ఇప్పటి ప్రసిద్ధార్థంలో రూఢాలయ్యాయని చెప్పవచ్చు.

**మరణానంతరస్థితి:**

ఋగ్వేదంలోని పదోమండలంలోని 14 వ సూక్తం మరణానంతరం మనష్యునికి చేసే సంస్కారాన్ని గూర్చి తెలుపుతున్నది. మరొక సూక్తాన్ని బట్టి మృతశరీరాన్ని పాతి పెట్టడం, దహించడం అమలులో ఉండేదని తెలుస్తున్నది (10-15-14 ). మరణానంతరం అగ్ని ఆ శరీరాన్ని ఊర్ధ్వలోకానికి తీసికొనిపోతాడు. ఆవ్యక్తి ఆత్మ తేజోమయలోకాన్ని చేరి, పితృదేవతలతో, యమునితో సంతోషంగా ఉంటుంది. అక్కడ మరొక భవ్యమైన శరీరాన్ని ధరించి, ఏలోపాలు లేని పరిపూర్ణతతో, అవాప్తసమస్తకాముడై, యముడు, వరుణుడు అనే రాజులసన్నిధిలో దేవతలలో ఒకడుగా వెలుగొందుతుంటాడు (10614-1-16). దివ్యమైన సంగీతాన్ని విని ఆనందిస్తూంటాడు (10-135-7).

**స్వర్గం - నరకం:**

ఋగ్వేదసంహితలో స్వర్గం ఆకాశ మధ్యంలో మూడవభువనంలో విష్ణువుయొక్క అత్యున్నతపదంలో ఉన్నట్లు చెప్పబడింది (10-15-14; 9-113-8-9; 1-154-5; 10-15-3). ఇది గొప్ప తేజోమయమైన లోకం. ఇక్కడికి వచ్చినవాళ్లకు ఆనందం, స్వేచ్ఛ వర్ణనాతీతాలు. యుద్ధాలలో ప్రాణాలు కోల్పోయినవాళ్లు, విరివిగా యజ్ఞాలలో దక్షిణలిచ్చిన వాళ్లు, తపశ్చర్యను నిష్ఠతో చేసినవాళ్లు, దానాలు చేసినవాళ్లు స్వర్గాన్ని పొందుతారు (10-154-2-5; 10-14-9).

నరకాన్ని గూర్చి ఋగ్వేదంలో స్పష్టంగా చెప్పబడలేదు అయినా 4వ, 7వ మండలాలలో ఉన్న విషయం నరకాన్ని ప్రతి పాదిస్తున్నదని చెప్పక తప్పదు.

వీటిలో దుష్క ృతులు పాపులు, అనృతులు, అసత్యులు అగాధమైన గోతిలో (వవ్రము) తోయబడతారని చెప్పబడింది (4-5-5; 7-104-3; 7-104-11-17).

**జగత్సృష్టి:**

ఋగ్వేదంలో పదవమండలంలో విశ్వసృష్టిని గూర్చి వర్ణన ఉంది. సృష్టికి ముందు సత్తు, అసత్తు అనేవే లేవు. వాయువు లేదు, ఆకాశం లేదు, మరి ఏమున్నది ? ఎక్కడ ఉన్నది ? ఎవరి రక్షణలో ఉన్నది ? అనే ప్రశ్నలతో ఆరంభమైన 129వ సూక్తం తరువాతి కాలంనాటి సాంఖ్యాది సిద్ధాంతాలకు మూలభీజమైందని చెప్పవచ్చు.

1. ముందు జలం సృష్టించబడింది
2. దానినుంచి వేడి ద్వారా మనస్సు ఆవిర్భవించింది.
3. సృష్టి దేనినుంచి ఆరంభమైందో చెప్పడం కష్టం.
4. విశ్వసృష్టియైన తరువాతనే దేవతలు వచ్చారు. "విశ్వసృష్టి రహస్యం ఆ పరమవ్యోమంలో ఉన్న అతనికే తెలుసు. లేదా అతనికి తెలియకపోవచ్చు." అన్న 7వ ఋక్కును బట్టి విశ్వసృష్టి గాంభీర్యం స్పష్టమౌతుంది.

**సాంఘికస్థితిగతులు:**

ఋగ్వేదసంహితలో చాలవరకు దేవతలవిషయాలు యజ్ఞయాగాది విశేషాలు ఉన్నాయని ముందే తెలిసికొన్నాం. అయినా అక్కడక్కడ ఆనాటి సాంఘికజీవనాన్ని గూర్చిన ఛాయలు లేకపోలేదు. ఆనాడు కూడ ఇప్పటిలాగా మనుష్యులు జూదాలాడి, సర్వస్వాన్ని కోల్పోయి, నిర్వేదంలో ఉండేవారని "కితవమాక్తా" న్ని బట్టి తెలుస్తున్నది (10-34). అలాగే వధువును వివాహానంతరం చీర సారెలతో భర్త ృగృహానికి పంపే ఆచారం కూడ ఉన్నట్లు మరొక సూక్తం ద్వారా స్పష్టంగా తెలుస్తున్నది (10-85).

**వర్ణాశ్రమవ్యవస్థ:**

ఋగ్వేదంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనేజాతులప్రసక్తి ఉంది (10-90-12). నాలుగు ఆశ్రమాలను గురించిన ప్రసక్తి స్పష్టంగా లేకపోయినా, అవి ఆనాడు పూర్తిగా లేవనడానికి వీలు లేదు. యజ్ఞయాగాది నిర్వహణ,

అందులో అగ్నికున్న ప్రముఖత్వం, అతనికున్న "గృహపతి" అనే పేరు, ఈ ఆశ్రమవ్యవస్థకు సూచకాలు. అలాగే "దంపతి" శబ్దం కూడ. మునులు పొడుగైన జడలను పెంచుకొని, పసుపురంగు వస్త్రాలను ధరించి, తపస్సు చేయడం ఇందులో (10-136-1,7) సుందరంగా వర్ణింపబడింది.

**సాంఘీకాచారవ్యవహారాలు:**

**విజ్ఞానరాశి:**

సంఘమునకును సారస్వతమునకును సన్నిహితమైన సంబంధము కలదు. అందుకు రచయితకూడ సంఘమున ఒక సభ్యుడు అగుటయే కారణము. అతడు తెలిసియో, తెలియకయో తననాటి సంఘమునందలి పరిస్థితులను తన రచనలో చేర్చు చుండును. ఋగ్వేదసంహిత కేవలము కర్మకాండను బోధించు మంత్ర సముదాయము మాత్రము కాదు. వింధ్యపర్వతములకును, హిమాలయములకును నడుమ గల భూభాగమునందలి ధర్మమును, విజ్ఞానమును, ప్రకృతిసంపదయు అందు చక్కగా ప్రతిబింబించుచుండును. తరువాత లోకమున వెలసిన రామాయణము, భారతము, పురాణములు అనువాని యందలి పెక్కువర్ణనములకు మార్గదర్శకములు అవియే.

**స్త్రీ, పురుష దైవారాధన:**

ఋగ్వేదమునందలి సూక్తములు దేవతాస్తుతిపూర్వకములుగాను, ప్రార్థనాపూర్వకములుగాను ఉండును.ఋగ్వేదమునందు సుమారు మూడువందలమంది దేవతలపేర్లు కలవు. వారిలో గొప్పమహిమ కలవారు ఇరువదిఐదుగురు, వీరిలో అగ్ని, ఇంద్రుడు, మిత్రుడు, సోముడు, వరుణుడు అనువారు ప్రధానులు. పైన పేర్కొనబడిన పురుషదైవములేకాక అదితి, ఇంద్రాణి, వరుణాని మున్నగు స్త్రీదేవతలు కూడ కొందరు కలరు.దీనిని బట్టి అప్పటివారు పై స్త్రీపురుషదైవములను ఆరాధించెడివారు అని తెలియుచున్నది.

**పశుధనము:**

ప్రాచీనకాలమందలి ఆర్యులకు గోవులే ప్రధానధనము. గోవు వారి ప్రత్యక్షదైవము. ఋగ్వేదమునందలి గోవులను వర్ణించు ఋక్కులను పఠించినచో వారు గోధనమును సంపాదించుట యందును, వానిని రక్షించుటయందును చూపిన ఆదరాభిమానములు తేటతెల్లములు అగును.

**వ్యవసాయము:**

వారి ప్రధానవృత్తి వ్యవసాయము. వారు పొలము దున్ని సేద్యము చేయుచుండిరి. వారు వాడిన సాధనములు కూడ కొన్ని సూక్తములలో పేర్కొనబడినవి. వానిలో "నాగలి" "కాడి" "మేడి" ముఖ్యమైనవి. వారు యవలు, గోధుమలు, నువ్వులు, చామలు (శ్యామాకములు) నీవారములు (నెవరిధాన్యము) మాషములు (మినుములు) మున్నగువానిని పండించుచుండిరి. ఋగ్వేదమున ధాన్యశబ్దము ప్రయోగింపబడినది.

**ఆహారము:**

ఆర్యులు యవలు, గోధుమలు పిండిగాచేసి నేతితోకలిపి తినెడివారు. పేలపిండిని కూడ వాడుచుండిరి. ఆవుపాలు, పెరుగు, మజ్జిగ తాగుచుండిరి. ఆవునెయ్యి వారికి మిక్కిలి ఇష్టము. వారు యాగములందు ఆవునేతిని, యవలు మున్నగు ధాన్యములను పురోడాశమునకై (యాగార్థమైన అప్పము) వాడుచుండిరి. మాంసమును హవిస్సు (అగ్నియందు వ్రేపు ద్రవ్యము) గా ఉపయోగించి మిగిలినదానిని తినుచుండిరి. వారు ఉపయోగించెడి పానీయములలో సోమరసము ప్రధానమైనది. ఆ రసము బలమును, తేజమును, ఆయువును వృద్ధిచేయునని వారి విశ్వాసము. సోమలతను శిలామయములైన రోళ్లలో నలగగొట్టి దాని రసమును తీయుచుండిరి.

**లోహములు:**

ఆర్యులు లోహములను, కఱ్ఱను ఉపయోగించెడివారు అనుటకు నిదర్శనములు కలవు. ఇనుముతో పనిముట్లుచేయు కమ్మరులు, బంగారు వస్తువులనుచేయు స్వర్ణకారులు, కఱ్ఱతో నాగళ్ళు మున్నగు కృషిసాధనములుచేయు వడ్రంగులు అప్పడు ఉండిరి.

**శస్త్రములు - యుద్ధము:**

ఆర్యులకు కృషియే ప్రధానవృత్తి అయినను శస్త్రజీవులు కూడ కొందరు ఉండిరి.రథికులు, సారథులు, గుఱ్ఱపురౌతులు (ఆశ్వికులు), పదాతులు అప్పడు ఉండిరి. వారు ఆత్మరక్షణమునకును, తమపై దండెత్తి వచ్చు శత్రువులను ఎదిరించుటకును, నూతన ప్రదేశములను ఆక్రమించుటకును శస్త్రములను ఉపయోగించుచుండిరి.

**వేట:**

ఆర్యులు గుఱ్ఱపుస్వారియందును, వేటయందును మిక్కిలి నిపుణులు. వారు వేటాడి సింహములను పట్టి పంజరములో బంధించెడివారు.

**వాణిజ్యము:**

ఋగ్వేదమున అచ్చటచ్చట అమ్ముట, కొనుట అను వ్యాపారమును తెల్పు పదములు ఉపయోగించబడినవి.దీనిని బట్టి ఆర్యులు వాణిజ్యమునకూడ ఆరితేరి ఉండిరనియు, నౌకలమీద పరదేశములకుపోయి తమదేశమునందలి వస్తువులను అచ్చటికి కొనిపోయి అమ్మి, అచ్చటి వస్తువులను తమదేశమునకు కొని తెచ్చుచుండిరనియు తెలియుచున్నది. సవ్యుడు అను ఋషి స్తోతలను వర్తకులతో పోల్చి ఉన్నాడు. దీనినిబట్టి కూడ అప్పడు క్రయవిక్రయములు విరివిగ సాగుచుండెను అని తెలియుచున్నది.

**స్త్రీలు:**

ఋగ్వేదమున స్త్రీధర్మములు పెక్కుచోట్ల వర్ణింపబడి ఉన్నవి. ఈ వర్ణనలనుబట్టి స్త్రీలకు అపారమైన గౌరవము ఉన్నట్లు వ్యక్తము అగుచున్నది. స్త్రీలు యజ్ఞాదికర్మలందు కూడ పురుషులవలె యాజమాన్యము వహించి తత్ఫలమునందు భాగస్వామినులు అగుచుండిరి. వారు విద్యాభ్యాసము కావించి గృహలక్ష్ములై గృహిణీ ధర్మమును చక్కగా నిర్వహించుచుండిరి. అవసరసమయములందు వారు పురుషులకు యుద్ధములలో కూడా తోడ్పడుచుండిరి అనుటకు నిదర్శనములు ఉన్నవి. స్త్రీలు ధర్మార్థకామ మోక్షములసం పాదనమున పురుషులకు తోడ్పడుచుండిరని తెలియుచున్నది.

**దానము:**

ఆకలితోఉన్నవారికి అన్నమును, పేదలకు ధనమును దానము చేయుట ఋగ్వేదమున పెక్కుచోట్ల పొగడబడి ఉన్నది. అప్పటి జనులు సత్యపరులై, కుటిలవర్తనము లేక సంచరించుచుండిరి అనుటకు సత్యమును, ఆర్జవమును వర్ణించు ఋక్కులే తార్కాణము.

**విద్యావిధానము:**

ఆంగిరసుడైన బృహస్పతి దర్శించిన విద్యాసూక్తమువలన అప్పటి విద్యావిధానము సూచింపబడుచున్నది. అందు "పండితులు ఒండొరులతో

స్నేహము వహించి ఉందురు". వారివాక్కులు విజ్ఞాన లక్ష్మీకి నిలయములు. వేదవిధులతో సంచరింపక, దేవతలను ఆరాధింపక, విద్యావివేకములు లేక ప్రవర్తించువారు బ్రాహ్మణులు కారు. కేవలం లౌకికవాక్కులను ఆశ్రయించువారు కర్షకులై వ్యవసాయము చేసికొందురని చెప్పబడినది.

**వివాహపద్ధతి:**

ఋగ్వేదమందలి దశమమండలమున నలువది ఏడు ఋక్కులతో కూడిన సూక్తమునందు వివాహమునకు సంబంధించిన మంత్రములు ఎన్నో ఉన్నవి. ప్రౌఢలై వర సమాగమమును కోరు కన్యలకు మాత్రమే వివాహము చేయ వలయును. స్త్రీ చిహ్నములు అంకురింపక, రజస్వలలు కాని కన్యలు పుట్టినింట ఉండ తగుదురు. దీనితో రజస్వలఅయిన కన్యలకు పెండ్లి చేసి, అత్తవారి ఇండ్లకు పంపెడివారని తెలియుచున్నది.

**కవితాసౌందర్యం:**

సకలవాఙ్మయబీజభూతమైన ఋక్సంహితను కవితాగవాక్షంలోంచి పరిశీలించినప్పుడు నిండుగా తీర్చిదిద్దబడ్డ, కవితాసుందరి మనకందులో ప్రత్యక్షమౌతుంది. సహృదయులకు చమత్కారాన్ని అందించగల ఈ సుందరి సౌందర్యం ఎన్నోవిధాలుగా మన మనో నేత్రాలనాకర్షిస్తుంది. కొన్ని చోట్ల తియ్యందనపు మూటలవంటి మాటలతోనూ, వస్తుస్వరూప స్వభావాలను మన కళ్లకు కట్టినట్లు బొమ్మలు గీచి చూపే రమణీయమైన వర్ణనలతోను, ఆనందాలఅంచుల్లోకి తీసుకుపోగలిగే మధురాతిమధురమైన భావనలతోను, అందమైన అలంకారాలతోనూ, ఏ పటాటోపంలేని చక్కని మకుట. మాణిక్యాలతోను ఇంకెన్నెన్నో రీతులతోను, నడుకలతోను ఆ ఆకర్షణ చిరస్మరణీయమౌతుంది.

**మండలాలు సంగ్రహ సమీక్ష:**

ఛందోబద్ధమైన ఋక్కులనబడే మంత్రాలసముదాయమే ఋక్సంహిత. చరిత్రకందనికాలంలో ప్రకృతిలోని అనేక పదార్థాల్ని వాటి అద్భుత శక్తి ప్రాభవాలను చూసి ఆనందించి, వాటి వెనుకగలదేవతామూర్తుల్ని వారి తాత్త్వికస్వరూపాన్ని దర్శించిన మహర్షులస్తోత్రసంపుటి అది. ఎవరెలా వ్యాఖ్యానిస్తే వారికలా కనపడే ఈ ఆర్ష విజ్ఞానకోశం అపౌరుషేయమని-(ప

వ్యక్తిచేతను తన బుద్ధిబలంతో ఆలోచించి వ్రాయబడ్డది కాదని) మహనీయులైన మహాఋషులచేత తపశ్శక్తితో దర్శింపబడిందని విశ్వాసం. ఇది ఎంతో సమంజసం. కాని భాష, పదసముదాయం, ఛందస్సు, రీతి, వ్యాకరణం, భావవిశేషాలు మొ॥ వాటిని బట్టి ఇది ఒకప్పుడు ఋషులచేత రచింపబడిందై ఉండవచ్చునని కొందరు విమర్శకులవాదం. ఎందరో ఋషులఅనుభవాలైన ఈ ఋక్కులు మొదట వేటికవే ముక్తకాలుగా ఉండి తరువాత ఒకచోట కూర్చబడి సంహితగా రూపొందించబడ్డాయి. సంహిత అంటే కూర్పు అని అర్థం. ఈ కూర్పులో ఓ చక్కని క్రమం కనబడుతుంది.

ఈ సంహితలోని 10 మండలాల్లోను, 2 నుంచి 7 వరకుగల6 మండలాలు కూర్పులోని తీరునుబట్టి స్వభావాన్ని బట్టి ఒకేరకంగా కనపడతాయి. 1,8,9,10 మండలాలు ఒక్కొక్కటి ఒక్కొక్క పద్ధతిలో అమర్చబడ్డాయి.

పై ఆరు మండలాలను 'ఋషిమండలాలు', 'వంశమండలాలు', 'కులమండలాలు' అని పిలుస్తూ ఉంటారు. దీనికి కారణం ప్రతి మండలం ఒక్కొక్క ఋషిచేతగాని లేక ఆ ఋషివంశపువారిచేత గాని దర్శించ బడ్డ మంత్రాలసముదాయంగా కనబడుటమే వేఱే ఋషి దర్శించిన మంత్రం మచ్చు కొకటి కూడా ఇందులో కనబడదు. ఈ ఆరుమండలాలకు వరుసగా గృత్సమదుడు, విశ్వామిత్రుడు, వామ దేవుడు అత్రి, భరద్వాజుడు, వశిష్ఠుడు ఋషులు.

ఎనిమిదవ మండలపు కూర్పులోని 103 సూక్తాలలో కణ్వుడు గాని కణ్వవంశీయులైన ఋషులుగాని మూడు వంతులకు పైబడిన సూక్తాలకు ఋషులుగా ఉన్నారు.

తొమ్మిదవ మండలం తన ప్రత్యేకతను స్పష్టంగా చాటి చెపుతుంది. ఈ మండలంలోని అన్ని సూక్తాలు తప్పనిసరిగా పవమాన సోమదేవతను గూర్చి సంభోధింపబడ్డాయి. అందువల్లనే దీనిని "పవమాన మండలం" అని వ్యవహరిస్తూ ఉంటారు.

మొదటి మండలంలో ఒక్కొక్క ఋషి దర్శించిన సూక్తాలను ఒక్క సముదాయంగా స్వీకరించి అలాంటి 14 సూక్త సముదాయాలు కూర్చబడ్డాయి. పదవ మండలంలో సూక్త మంత్రాలసంఖ్య తప్ప మరి ఏ నియమం కనబడదు.

వాలఖిల్య సూక్తాలనే పేరుతో 11 సూక్తాలు ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం 8వ మండలం చివరిలో చేర్చబడ్డాయి. వాటికి మండలానువాక సంఖ్య పరిగణనంలో గుర్తింపు లేదు. సాయణా చార్యులవారు ఈ సూక్తాలకు భాష్యం వ్రాయలేదు వీటికి పద పాఠంకూడా లేదు. ఇవిగాక 10 ఆప్రీ సూక్తాలు పది మండలాల్లోనూ అక్కడక్కడా కనిపిస్తాయి.

ఇది స్థూలంగా ఋగ్వేదమండలస్వరూపం, ఋక్సంహితలోని విషయపరిశీలనం చాలా కష్టమైనపని. ఇందులోలేనిది లేదన్నట్టుగా అన్ని విషయాలు కనబడతాయి. వేదార్థాన్ని విచారిస్తూ వచ్చిన పరంపర ఏకారణాన్నో మధ్యలో విచ్ఛిన్నమవడం వల్ల చాలా వేలసంవత్సరాలవెనక ఏర్పడ్డ ఈ మంత్రాలఅసలు అర్థం ఏమిటన్నది విమర్శకులకందకుండా ఉంది.

'పశువులకాపరులతో సమానమైన అనాగరికులైన ఆర్యులు ప్రకృతిని, దానిలోని శక్తిని చూచి అర్థంకాక, వారికి నచ్చినరీతిలో భయంకరం, ఆశ్చర్యకరమైన ప్రకృతిని భావించుకున్న తీరుకు శబ్దరూపమే ఈ మంత్రాలు' అని కొందరి వాదం. అలాకాక 'మంత్రాలఉచ్చారణద్వారా వాటిలోని అజేయ శక్తి వల్ల ఆయా దేవతలను సాక్షాత్కరించుకొని వివిధ యజ్ఞయాగాదులద్వారా వారిని సంతృప్తులను చేయడానికి ఉపయోగపడేవి మంత్రాలు' అని మరికొందరి భావన.

'బాహ్యరూపంలో ప్రకృతి, దేవతలు అర్థంగా భాసించినా వాటి వెనక నిగూఢంగా అధ్యాత్మికవిషయాలు దాచబడ్డాయి. ఆ విషయ పరంగానే వేదాల్ని వ్యాఖ్యానించాల'ని మరికొందరి మతం.

కాగా ప్రతి మంత్రానికి మూడురకాలైన అర్థాల్ని వివరించవచ్చు. 1. ఆధిభౌతికార్థం, 2. ఆధిదైవికార్థం 3. ఆధ్యాత్మికార్థం. ఉదాహరణకు - ఉషస్సూక్తంలోని ఉషశ్శబ్దానికి ప్రతి ఉదయం సాక్షాత్కరించే 'అరుణోదయ'మని ఆధిభౌతికార్థం. మనుష్యులను నిద్రనుంచి మేల్కొలిపి జాగృతులను చేస్తూ ఉపకరించే ఉషఃకాలాధి పతియైన 'ఉషోదేవత' అని ఆధిదైవికార్థం. మనుష్యులఆహంకార, మమకారాది రూపమైన అజ్ఞానాన్ని నశింపజేసి, ఆత్మస్వరూప సాక్షాత్కారానికి ఉపయోగించే 'ఆత్మతత్త్వజ్ఞానం' అని ఆధ్యాత్మికమైన అర్థం. ఈ మూడర్థాలను స్వీకరించి సూక్తంలోని ప్రతి మంత్రానికి మూడురకాలవ్యాఖ్యానం కొనసాగించవచ్చు.

వైజ్ఞానిక రంగంలో చాలా ముందుకు పోయామన్న ఈ కాలపు విజ్ఞానానికి సమంగానో ఎక్కువగానో అనేక విషయాలు ఋజ్మంత్రాల్లో కనపడతాయి. మనకర్థంకానివన్నీ ఆ మంత్రద్రష్టలఅనాగరికతకు తార్కాణాలనుకోవడం ఉచితం కాదేమోననిపిస్తుంది. ఈ మంత్రాలకు సంబంధించిన సరైన అర్థాన్ని అవగాహణ చేసుకోవడం వైజ్ఞానికంగా ఇంకా పురోగమిస్తేగాని కుదరదేమో!

ఋక్సంహితలోని విషయాలను అన్ని దృక్పథాలనుంచి పరిశీలించడం ప్రస్తుతం కానిపని. కాబట్టి అందరికీ సులభంగా అర్థమయ్యేవి, ఇంతో కొంతో దేశకాలానుసారంగా అందరికీ ఆసక్తిని పెంపొందించేవి మండలాలవారీగా కొన్ని మాత్రమే ఇక్కడ పేర్కొన బడుతున్నాయి. దీనిని కొలబద్దగా తీసుకొని వేదంలో ఉండే విషయాలు ఇంతేనని మాత్రం భ్రమపడకూడదు. సమీక్షకోసం కొన్నింటిని మాత్రమే ఇక్కడ ప్రస్తావించడం జరుగుచున్నది.

## మొదటి మండలం

**అందరికి వందనాలు:**

అవతలి వ్యక్తిలో ఉండే గొప్పతనాన్ని గుర్తించడం, ప్రపంచంలో పరమాత్మను సందర్శించడం, ఆనాటివారి ఆలోచనలో మనకు స్పష్టంగా కనబడుతుంది.

'పెద్దలకు-చిన్నలకు, యువకులకు - వృద్ధులకు నమస్కారం. యజ్ఞాలచేత దేవతలకు ప్రీతిని కలిగించినప్పటికీ, పెద్దలకు, మనకన్నా గొప్పవారికి గౌరవాన్నివ్వడంలో మాత్రం ఏమరుపాటు లేకుండా ఉందాం! (1-27-13).

**కాలచక్రం:**

ఆనాటివారు కాలాన్ని ఎంతో చక్కగా పరిశీలించారు. 'కాలమనే నిత్యమైన చక్రానికి పన్నెండు ఆకులు (నెలలు) ఉన్నాయి. నిరంతరం తిరుగుతూ ఉండే ఈ చక్రానికి ఏడువందలఇరవైమంది కొడుకులు (360+360=720 పగళ్ళు, రాత్రులు) ఉన్నారు' (1-164-11).

## రెండవ మండలం

**శుభాకాంక్ష:**

ఈ మండలంలో సామూహికంగా అందరికి మంచి కలగాలనే భావం ఇలా కనబడుతున్నది.

'ఓ ఈశ్వరా ! మాకు అన్నిటికన్నా శ్రేష్ఠాలైన ధనాలనివ్వు ! వివేకవంతులమైన మాకు మాకర్తవ్యాన్ని తెలియజేయి. మాలో సన్నిహితుడవై ఉండు. మితిలేని ఐశ్వర్యాన్ని, ఆరోగ్యాన్ని, మధురమైన వాక్కును ప్రసాదించు. ప్రతి ఒక్కరోజును మంచి రోజుగా చేయి'. (2-21-6).

**మంచిదోవలో పెట్టే బృహస్పతి :**

'ఓ బృహస్పతీ ! నీవు మమ్మల్ని సన్మార్గంలో పెట్టి కాపాడుతున్నావు. నిన్ను శరణుపొంది నీకు స్వాత్మసమర్పణం చేసికొన్న వానికి పాపం, భయం, ఆపద, నాశం, శత్రువులు, చెడుమిత్రులు ఉండరు. మా సత్ప్రవర్తనకు ప్రతిబంధకమైన అంత:శత్రువులను నాశనం చేయి. నీవు మారక్షకుడవు. మంచిమార్గంలో మమ్మల్ని చేర్చి జ్ఞానాన్ని ప్రసాదించు. జ్ఞానాన్ని పొంది నిన్ను మరింతగా సేవించగలం. పెడమార్గాన్ని పట్టిస్తున్న మా అజ్ఞానాన్ని దూరంచేసి మా మార్గాన్ని నిష్కళంకం చేయి. (2-23-4,5,6,7).

## మూడవ మండలం

ఈ మండలంలో అగ్ని మనకు సర్వస్వాన్ని ఇచ్చేవాడుగా కీర్తింపబడ్డాడు.

**దుష్టశిక్షణ - శిష్టరక్షణ :**

భగవంతుడు దుష్టులను శిక్షించడం, శిష్టులను రక్షించడం ఈ మండలంలో పేర్కొబడింది. 'సర్వశక్తీ ! భగవంతుడా! అన్ని దిక్కులలో ఉండే క్రూరులను సమూలంగా నాశనంచేయి. ఎవడైనా సరే, మంచివాడిని రక్షించు'

## నాల్గవ మండలం

**సత్పురుషులు :**

ఈ మండలంలో సత్పురుషులప్రవృత్తిని గురించి ఒక చక్కని పరిశీలన మనకు కనబడుతుంది. ' రైతు గుఱ్ఱాలగుంపులో తను కూర్చోడానికనువైన విశాలమైన వెన్నుగలవేవి, అలాంటి వెన్ను లేనివేవి అని ఎలా తెలుసుకుంటాడో అలాగే సత్పురుషులు జ్ఞానంనుంచి అజ్ఞానాన్ని విడిగా తెలుసుకొంటున్నారు. వారు ఈశ్వరుని దర్శించడానికై ఎల్లప్పుడూ మంచిపనులే చేస్తారు. కమ్మరివాడు ఖనిజాన్ని కరిగించి శుభ్రం చేసినట్లు ఆధ్యాత్మికతత్త్వజ్ఞానంతో వారు తమను తాము పవిత్రీకరించు కొంటున్నారు. అనేకసార్లు ఆత్మప్రకాశాన్ని పొంది

దానిని తమచుట్టూ ప్రసరింపజేసుకోవడానికి ఆధ్యాత్మికపరిషత్తులలో ఆత్మవిచారాన్ని సాగిస్తూ వైదికజ్ఞానాన్ని పొందుతున్నారు'. (4-2-11,17)

## ఐదవ మండలం

**వేదాలు ఎవరిని ప్రేమిస్తాయి :**

భగవంతుని గుర్తించినవాణ్ణి వేదాలు ప్రేమిస్తాయని ఈ మండలంలో చక్కగా వివరించబడింది.

## ఆరవ మండలం

**సంఘం - సామాన్యమానవుడు :**

ఆనాటి సంఘాన్ని గురించి, సామాన్యమానవుణ్ణి గురించి చక్కని పరిశీలన ఇందులో మనకు కనబడుతుంది.

'సంఘాన్ని ప్రేమించు. గౌరవించు. ఆకలితో బాధపడే అనాథలను రక్షించు. సత్కార్యాలను చేయడానికి కావలసిన శక్తి సామర్థ్యాలు నీకు కలగాలి. శాశ్వతమైన ధర్మం విలువలను పరిరక్షిస్తూ అందరికి ఉపకారం చేస్తూ జీవనం సాగించు. మూర్ఖతతో హింసతో రాక్షసత్వంతో మమ్మల్ని వశపరచుకొనేవ్యక్తి మమ్మల్నేమీ చేయలేడు. అన్నీతెలిసిన ఆ పరతత్త్వం సామాన్య మానవుల్ని రక్షించే భారాన్ని స్వీకరించాలి. ఆయనకు ఏ దిశనుంచీ ఏ ఆపదా రాకుండా ఉండాలి'. (6-75,9-19)

## ఏడవ మండలం

**అప్పుల బాధ :**

అప్పులతో బాధపడటం మానవుడికి ఈనాడు కొత్తకాదు. ఆనాడు కూడా అప్పులతో బాధపడటం ఉన్నది. 'అప్పులను తీర్చే ధనం నిజంగా గొప్పవస్తువు. అంతులేని సంపదలకు మనమధిపతులం కావాలి. అప్పులేని వాడు సుఖజీవి' (7-4,7-8).

## ఎనిమిదవ మండలం

**మూర్ఖులనుంచి కాపాడండి :**

వివేకం కలవాళ్ళు అజ్ఞానులకు దూరంగా పారిపోవడం ఆనాటికే ఉంది. 'ఓ మిత్రావరుణులారా ! ఎవడు శ్రద్ధతో విచారించడానికి ఇష్టపడడో, ఎవడు

ఆధ్యాత్మికవాదంలో పాల్గొనడో, అలాంటి అజ్ఞాని బాహువులనుంచి మమ్మల్ని రక్షించండి' (8-101-4)

## తొమ్మిదవ మండలం

**పవమానసోముడు:**

ఆనాడు సంఘంలో ప్రసిద్ధమైన అనేక లౌకికోపమానాలతో ఇందులో పవమానసోముడు వర్ణింపబడ్డాడు.

'పవిత్రస్వరూపుడవైన సోముడా ! సమస్త ప్రాణులు నీనుంచి పుట్టినవే. నీవే ఈ సకలజగత్తుకు అధిపతివి. మా నివాసానికి ఈ భూమిని ఈ దేహాన్ని నిర్మించింది నీవే. నీవే అందరిని పవిత్రుల్ని చేస్తున్నావు. ఐహికాముష్మికాలతో నశించని సంపదను మా కివ్వు. కొత్తగా పుట్టిన తన దూడమీద ఆవు ఎలా ప్రేమగా ఉంటుందో, అలా నీపైనే మానవులందరూ ప్రేమతో ఉండి ఆనందిస్తున్నారు.

చంటిబిడ్డ తల్లితండ్రుల చేతుల్లోకి, జారుడు ప్రియురాలిదగ్గరకు, పెండ్లికుమార్తె వరుని దగ్గరకు వేగంగా పరుగెత్తినట్లు పవమాన సోముడు తన భక్తులదగ్గరకు త్వరగా పరుగెత్తి వస్తున్నాడు. సొంతంగా ఇల్లు కట్టుకొన్నవాడు అందులో నివసించాలని కోరుకున్నట్లు పవిత్రహృదయంలో నివసించడానికి పవమాన సోముడు త్వరపడుతున్నాడు' (9-36-28, 9-100-27, 9-101, 14,15).

## పదవ మండలం

**జూదగాడు:**

జూదగాడి మనస్తత్వాన్ని ఎంతచక్కగానో వర్ణిస్తూ ఆనాటి సాంఘీకజీవనాన్ని మనకన్నులకు కడుతున్నది ఈ సందర్భం.

'దేవతలకు సోమంలాగా నాకు ఈ విభీతకవృక్షంలో కాసిన పాచికలు చాలా ఇష్టం. నాతో నా స్నేహితులతో నా భార్య చాలా మంచిగా ఉండేది. ఆమె నన్నెప్పుడూ బాధించలేదు. కానీ కేవలం జూదంమీది ప్రేమతో నేనామెను బాధించాను. దూరంచేసుకున్నాను. అత్త ద్వేషిస్తున్నది. జూదంలో సర్వస్వాన్ని పోగొట్టుకునే వాడికి మిత్రులెవరూ ఉండరంటూ భార్య దగ్గరకు రానీయడం లేదు.

ఓ జూదగాడా ! జూదమాడకు ! వ్యవసాయం చేసుకో ! దానివల్లకలిగే సంపదతో తృప్తిపడు. ఇది భగవంతుడు మనకిచ్చిన తీర్పు, సందేశం. ఓ దేవతలారా ! మాకు మిత్రులై ఆనందాన్నిచ్చి మమ్మల్ని రక్షించండి. ఈ పాచికలకు మళ్ళా ఎప్పడు మమల్ని బానిసలను కానీయకండి'. (1--34,1-14)

**సమసమాజ నిర్మాణం :**

'వర్గభేదం ఉండకూడదు. దరిద్రనారాయణులను సేవించాలి' అని ఈనాడు మనం అనుకునే మాటలు కొత్తవికావు. ఋగ్వేదమే ఈ వాదానికి నాంది పలికింది.

'దరిద్రుడే చస్తాడు ధనికుడు చావడన్న నియమంలేదు. ప్రతివాడికి చావు తప్పదు. తనకున్నదాన్ని పంచియిచ్చేవాడి ఐశ్వర్యం ఎప్పడూ తరగదు. అలా చెయ్యని వాడికి మిత్రుడనే వాడుండడు. కడుపు చేతపట్టుకుని, కళ్లల్లో ప్రాణాన్ని పెట్టుకొని అన్నార్తు డై వచ్చిన బీదవాడికి అన్నంపెట్టక కలిగి ఉండి తానొకడే తినే ధనికుని విషయంలో ఎవరికీ సద్భావం ఉండదు. అన్నంకోరి వచ్చిన పేదవాడి ఆకలితీర్చి తాను భుజించేవ్యక్తికి ఎప్పడూ ఏ కొరతా రాదు. అన్నివైపులనుంచి వాడికి సహాయం లభిస్తుంది. అతనికే మిత్రులు అధికంగా తోడ్పడతారు. తన తోటివారికి, బంధువులకు, సేవకులకు అన్నం పెట్టనివాడు మిత్రుడేకాడు.

ధనికుడైనవాడు తను ప్రయాణించవలసిన దూరాన్ని గుర్తు పెట్టుకొని తనధనాన్ని లేనివాడికి పంచి ఇవ్వాలి. రథంలోని చక్రం లాగా సంపదలు క్షణంలో వస్తున్నాయి, క్షణంలో పోతున్నాయి, ఎవడు మానవతాహీనుడై, క్రూరుడై ధాన్యాదులను కేవలం తన ఒక్కడి కోసమే దాచి ఉంచుకుంటాడో, నేను నిజం పలుకుతున్నాను - వాడు తప్పక నశిస్తాడు. ఒక సామాన్యమానవుడు తనకన్నా రెండురెట్లు ధనం గలవాడిని ఆశ్రయిస్తాడు. రెండురెట్ల ధనం గలవాడు మూడురెట్ల ధనం గలవాడిని, వాడు నాలుగురెట్ల ధనం గలవాడిని. ఇలాగే తనకన్నా గొప్పవాడిని ప్రతివాడూ ఆశ్రయిస్తున్నాడు. ఈ తత్త్వంతెలిసి ధనికుడైనవాడు గర్వపడకూడదు. చేతులు రెండూ ఒకేమాదిరిగా ఉన్నా సమానమైన పని చేయలేవు. రెండావులు ఒకేసారి ఈనినా సమానమైన పాలు ఇవ్వలేవు. కవలలే అయినా ఒకేరకమైన బలం ఇద్దరిలో ఉండదు. అలాగే అందరూ మానవులే అయినా, అందరూ దాతలు కాలేరు'.

వేదం చేసిన మహత్కార్యం స్త్రీ, పురుషులలైంగిక స్వేచ్ఛను అరికట్టడం - దాన్ని నిబద్ధీకరించడం. కుటుంబ బాధ్యతలు స్వీకరించేట్లు చేయడం. పశువులలో వలె సంతాన బాధ్యత తల్లిది మాత్రమేకాక తండ్రినికూడా బాధ్యుణ్ణి చేయడం. వివాహం వేదం ఏర్పరచిన ఓ మహత్తర వ్యవస్థ. ఇది కుటుంబాన్ని కలిపి ఉంచుతుంది. మానవుడు ప్రేమ, అభిమానం, ఆత్మీయత, అనురాగం, ఈర్ష్య, ద్వేషం, ప్రతీకారంలాంటి సమస్తమూ కుటుంబంనుంచే నేర్చుకుంటాడు. నిన్నటి, నేటి, రేపటి ఎంతటి ప్రగతిశీలసమాజం అయినా కుటుంబ సంక్షేమం మీదనే ఆధారపడి ఉంటుంది.

# యజుస్సంహిత

## (యజుర్వేదం)

'యజ్' అనే ధాతువుకు దేవపూజ, దానాదులు అని అర్థం. ఇది యజ్ఞయాగాది క్రియాకలాపాల్ని వివరించే వేదం కాబట్టి దీన్ని యజుర్వేదం అంటారు.

**సంప్రదాయభేదం:**

ఈ యజుర్వేదానికి 'బ్రహ్మసంప్రదాయం', 'ఆదిత్యసంప్రదాయ' మని రెండు సంప్రదాయాలున్నాయి. బ్రహ్మసంప్రదాయమే కృష్ణయజుర్వేదమని, ఆదిత్యసంప్రదాయం శుక్లయజుర్వేదమని శతపథబ్రాహ్మణం చెబుతున్నది. ఇలా యజుర్వేదం మొదటరెండు విభాగాలను పొందింది.

**ప్రచారం:**

ఇందులో శుక్లయజుస్సంహిత ఉత్తరభారతంలోను, కృష్ణయజుస్సంహిత దక్షిణభారతంలోను ప్రసిద్ధిని పొందాయి. యజుర్వేదానికి మొత్తం 101 శాఖలున్నాయి.

# కృష్ణ యజుస్సంహిత

**యజుస్సంటే ఏమిటి?**

దేవపూజకు, దేవతలకు హవిస్సులను సమర్పించడానికి ఉపయోగించే మంత్రమే యజస్సు.

**దేశం:**

యజుర్వేదం ఋగ్వేదంలాగా సింధునదీతీరంలో ఏర్పడలేదు. మనువుచేత బ్రహ్మావర్తమని ప్రశంసింపబడ్డ కురుక్షేత్రంలో ఆవిర్భవించింది. దీనికే 'బ్రహ్మర్షిదేశ' మని కూడా పేరు. ఇది సింధునదీతీరానికి చాలాదూరంలో తూర్పున ఉన్నది. ఈ వేదంలో సింధునదిగాని దాని శాఖలుగాని పేర్కొనబడలేదు. ఉత్తరభారతదేశం మధ్యలో ఉన్న కురు - పాంచాలదేశాలప్రస్తావం ఇందులో కనబడుతుంది. కురురాజ్యంలో గలకురుక్షేత్రమే దీనికి ఉత్పత్తి స్థానమని చెప్పవచ్చు. ఇది సరస్వతి, దృషద్వతినదులనారంభించి తూర్పుదక్షిణంగా ఉన్న యమున వరకు వ్యాపించి, శుతుద్రి-యమునానదుల మధ్యభాగంలో ఉన్నది. దీనిని "సీర్‌హింద్" అని అంటారు. దీనికి తూర్పున పాంచాలదేశం. ఇది 'మిరుట్' నుంచి అలహాబాద్ వరకు వ్యాపించి, గంగా - యమునలమధ్యలో ఉన్న 'డోయాబ్' దేశానికి హద్దుగా ఉన్నది.

**కాలం:**

ఋక్సంహితలోని ఋక్కులు కొన్ని యజుర్వేదంలోను కనబడటంవల్ల ఇది దానికంటే నవీనమైనదనడంలో సందేహం లేదు. చారిత్రికులనిర్ణయాన్ననుసరించి క్రీపూ. 1500 సం॥ లోపు, ఋక్సంహిత ప్రాదుర్భావం తరువాత ఇది ఏర్పడిందని అనుకోవచ్చు. భారతీయ సాంప్రదాయవాదులు ఈ కాలనిర్ణయాన్ని అంగీకరించరు.

**విషయం:**

సమాజాభ్యుదయంకోసం యజ్ఞాలనాచరించడం, ఆధ్యాత్మికౌన్నత్య సంపాదనం, భౌతికవిజ్ఞానం, గణితం మొ॥ విషయాలు ఈ సంహితలో వివరింపబడ్డాయి.

**పరిశోధన - ప్రచురణ:**

కృష్ణయజుర్వేదంలోని కఠశాఖకు సంబంధించిన కాఠక సంహితను ఎల్.వి.ష్రోడర్ 1900-1910 లో లీప్జిగ్‌లో సంపాదించి, ప్రచురించాడు. కొన్ని వివరణలతో ఈ సంహితను ఎస్. కీత్. రాయల్ ఏషియాటిక్ సొసైటి ఆఫ్ గ్రేట్ బ్రిటన్ & ఐర్లండ్ ద్వారా 1910 లో ప్రకటించాడు. కపిష్ఠలకఠసంహితపైన ష్రోడర్ చాలా పరిశోధనలు చేశాడు. కాలాపశాఖగా ప్రసిద్ధిపొందిన మైత్రాయణీయసంహితను 1881-1886 లో లీప్జిగ్‌లో సంపాదించి ఎల్. ష్రోడర్ ప్రచురించాడు. ఇందులో కొన్ని బాగాలను ఇతడు జర్మన్‌లోకి అనువదించాడు కూడ.

**ఉప-వేదం:**

యజుర్వేదానికి ధనుర్వేదం ఉపవేదం. అది నాలుగుభాగాలుగా ఉండేది. ఇప్పడు అభ్యసించేవాళ్ళు లేక నశించిపోయింది. అందులో 1. ముక్తక 2. అముక్తక 3. ముక్తాముక్తక 4. యంత్రముక్తాలనే నాలుగురకాలఅధ్యాయాలుగా వర్ణింపబడ్డాయి.

## శాఖలు - విభాగం

**మొత్తం-శాఖలు:**

కృష్ణయజుర్వేదానికి మొత్తం 86 శాఖలున్నాయి.

**ఇప్పడు-దొరికేవి:**

కృష్ణయజుర్వేదానికి గల86 శాఖలలో 82 శాఖలు నశించిపోగా ఇప్పడు నాలుగు శాఖలు దొరుకుతున్నాయి. అవి 1. తైత్తరీయశాఖ 2. మైత్రాయణీయశాఖ 3. కఠశాఖ 4. కాపిష్ఠల కఠశాఖ.

## సంహితావిభాగం

**తైత్తిరీయ-సంహిత:**

ఈ సంహితలో 7 కాండలు, 44 ప్రపాఠకాలు, 635 అనువాకాలు ఉన్నాయి. ఇందులో వాజపేయయాగం, రాజసూయయాగం మొ॥ యాగాలు చక్కగా వర్ణింపబడ్డాయి. దీనికి భట్టభాస్కరుడు, సాయణాచార్యుడు, ప్రామాణికమైన భాష్యాలు వ్రాశారు.

| కాండల సంఖ్య | ప్రపాఠకాల సంఖ్య | అనువాకాల సంఖ్య |
|---|---|---|
| 1 | 8 | 140 |
| 2 | 6 | 75 |
| 3 | 5 | 55 |
| 4 | 7 | 72 |
| 5 | 7 | 120 |
| 6 | 6 | 66 |
| 7 | 5 | 107 |
| | 44 | 635 |

**మైత్రాయణీ-సంహిత:**

ఈ సంహితలో 4 కాండలు, 54 ప్రపాఠకాలు, 2144 మంత్రాలు ఉన్నాయి. ఇందులో దర్శపూర్ణమాస - చాతుర్మాస - రాజసూయ - అశ్వమేధాది యాగాలు ప్రతిపాదింపబడ్డాయి.

**కఠసంహిత:**

ఇందులో 5 కాండలు 40 స్థానకాలు (అధ్యాయాలు) 13 అనువచనాలు, 843 అనువాకాలు, 3091 మంత్రాలు ఉన్నాయి. అగ్నిష్టోమ - అశ్వమేధ - కామ్యేష్టి - రాజసూయాలు ఇందులో వర్ణింప బడ్డాయి. పతంజలి మహాభాష్యంకాలంనాటికి దీనికి ఎక్కువ ప్రసిద్ధిప్రాచుర్యాలున్నాయి.

**కాపిష్ఠలకఠ-సంహిత:**

ఇందులో ఆరు ఖండాలున్నాయి. మధ్యలో విచ్ఛేదంకలఅష్టకాలుగా ఇవి విభజింపబడ్డాయి. దీనికి గల48 అధ్యాయాల్లో 32,33,43, అధ్యాయాలు దొరకడం లేదు. 9వ అధ్యాయం నుంచి 24వ అధ్యాయం వరకు ప్రతి అధ్యాయం అక్కడక్కడ లోపించే ఉంటాయి కాని సంపూర్ణంగా ఉండవు. ఈ

శాఖలో స్వరాంకన పద్ధతి ఋగ్వేదంలాగానే ఉంటుంది.

**శాఖలు - దేశవ్యాప్తి**

కృష్ణయజుర్వేదం కురుక్షేత్రంలో ఆవిర్భవించినా దానివ్యాప్తి భారతదేశమంతటా ఉన్నది. గ్రీకులు మన దేశంమీదకు దండెత్తి వచ్చినప్పుడు పంజాబ్ - కాశ్మీరరాష్ట్రాల్లో కఠ - కపిష్ఠలశాఖలను అధ్యయనంచేసిన పండితులెందరో ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికీ కఠశాఖ కాశ్మీరంలో బ్రతికే ఉన్నది. కానీ మన దురదృష్టంవల్ల కపిష్ఠలశాఖ పూర్తిగా అంతరించిపోయింది. మహాభాష్య కారుడైన పతంజలి ఆ రోజుల్లో కఠకలాపశాఖలు రెండు భారతదేశమంతటా వ్యాపించి ఉన్నట్లు, అలాగే రామాయణం ద్వారా ఈ శాఖలు త్రేతాయుగంనాటికే అయోధ్యలో ప్రసిద్ధాలుగా ఉన్నట్లు తెలుసుకుంటున్నాం.

ఆంధ్రదేశంలోనే కృష్ణయజుర్వేదం బాగా స్థిరపడింది. గోదావరి దక్షిణప్రాంతంలో 1. తైత్తిరీయ 2. మైత్రాయణీయ (శామాయనీయ) శాఖలుండేవి. ఇప్పుడు తైత్తిరీయశాఖకు ప్రామానికమైన పరంపర 'కోనసీమ' అని ప్రసిద్ధిగాంచిన గోదావరీతీరంలోనే ఉన్నది. 1. ఔఖ్య 2. ఆపస్తంబి 3. సాత్యాషాఢి 4. శ్రాథేయి అనే నాలుగు శాఖలు ఆంధ్రదేశంలో కృష్ణాతీరంలోను, మాల్యాద్రిప్రాంతంలోను వ్యాప్తిని పొందాయి. 1. కాండికేయ 2. బోదాయనీయ 3. హిరణ్య కేశిశాఖలు దక్షిణదేశమంతట వ్యాపించాయి.

మైత్రాయణీయశాఖకు సంబంధించిన 7 ఉపశాఖలు సౌరాష్ట్ర, కాశ్మీర, ఘుర్జర, గౌడ, ఆంధ్రదేశాల్లో వ్యాప్తిని పొందాయి. ఇప్పుడు కృష్ణ యజుర్వేదంలో ప్రధానంగా ఉన్న శాఖ తైత్తిరీయశాఖ.

**పాఠ-విశేషాలు**

వేదాధ్యయనానికి ఆదరణ లేకపోవడంవల్ల వింటుంటేనే శ్రోతలను ఆనందపరవశుల్ని చేసే జటాపాఠం, ఘనపాఠం మాత్రం ప్రచారంలో మిగిలాయి. ఘనపాఠానికి లభించిన ప్రసిద్ధిని మిగత పాఠాలు పొందలేక పోయాయి. అందువల్ల ప్రతి వేదపండితుడు ఘనపాఠి కావాలని కృషిచేయడం మొదలు పెట్టాడు.

**మంత్రద్రష్టలగు-మహర్షులు**

ప్రళయకాలంలో భగవంతునిలో లయాన్నిపొంది నిత్యసిద్ధంగా ఉన్న వేదాలను మహర్షులు తమ తప: శక్తి చేత మళ్లీ పొందారని వ్యాసమహర్షి చెప్పాడు.

ఈ సంహితలోనున్న మంత్రాలను మహనీయులైన ఈ క్రింది ఎందరో మహర్షులు దర్శించారు.

| | | |
|---|---|---|
| 1. ప్రజాపతి | 2. గోతముడు | 3. దీర్ఘతముడు |
| 4. పరమేష్ఠి | 5. ఆత్రేయుడు | 6. వామదేవుడు |
| 7. వసిష్ఠుడు | 8. మేధాతిథి | 9. మధుచ్ఛందుడు |
| 10. నారాయణుడు | 11. కుత్సుడు | 12. విశ్వామిత్రుడు |
| 13. వరుణుడు | 14. ఆంగీరసులు | 15. శునఃశేపుడు |
| 16. ఆగస్త్యుడు | 17. జమదగ్ని | 18. భరద్వాజుడు |

**దేవతలు**

కృష్ణయజుసంహితలో మొత్తం వందమందికి పైగా దేవతలున్నారు.

| | | |
|---|---|---|
| 1. అగ్ని | 2. ఇంద్రుడు | 3. సవిత |
| 4. ప్రజాపతి | 5. విద్వాంసులు | 6. విశ్వేదేవులు |
| 7.యజ్ఞము | 8. సూర్యుడు | 9. వాయువు |
| 10. సోముడు | 11. ఈశ్వరుడు | 12. బృహస్పతి |
| 13. రుద్రుడు | 14. విష్ణువు | 15. పితరులు |

**ఛందస్సు**

వేదాంగాల్లో మూడోది ఛందస్సు. వేదార్థాన్ని తెలుసుకోవడంలో వ్యాకరణాదులు ఎలా ఉపయోగిస్తాయో ఛందస్సు కూడా అలాగే ఉపకరిస్తుంది. ఆయామంత్రాలకు సంబంధించిన ఋషి-ఛ్ఛందో-దైవత-బ్రాహ్మణాలను తెలిసికోకుండా చేసే అధ్యయనం, అధ్యాపనం, యజనం, యాజనం, నిష్ఫలాలని ఆర్షేయబ్రాహ్మణం చెబుతున్నది.

**వైశిష్ట్యం**

లోకక్షేమంకోసం ఏర్పడిందే యజ్ఞభావన. ఈ యజ్ఞానికి సంబంధించిన విశేషాలను ఇతరవేదాలు వివరించినప్పటికి యజుర్వేదం సంపూర్ణంగా యజ్ఞస్వరూపాన్ని, యజ్ఞోపకరణాలను, యజమానిని అనేక కోణాల్లోంచి పరిశీలించి, వాటికి సంబంధించిన అనేకవిషయాలను విపులంగా మనకు తెలియజేస్తుంది. అంటే యజ్ఞనిర్వహణలో యజుర్వేదం చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నదని భావం.

పరమేశ్వరుని ఉచ్ఛ్వాసనిశ్వాసాలే వేదాలని అవే ఉద్ఘోషిస్తున్నాయి. ఆయన వేదంద్వారానే ప్రపంచాన్నంతా రక్షించదలచి, మనకు హితమైనమార్గాన్ని అందులో ఉపదేశిస్తున్నాడు. ఉదాహరణకు - మనకు కావలసిన ఆహారపదార్థాలు ఎలా లభిస్తాయో, వర్షాలెలా కురుస్తాయో, ఆ వర్షజలంలో ఉండే శక్తిని ఎన్నివిధాలఉపయోగించుకోవచ్చో, ఇవన్నీ ఈ సంహితలో ఎంతో చక్కగా ప్రతిపాదింపబడ్డాయి.

ఈ వేదంలో చెప్పబడ్డ ఉపాసనాలవల్ల కేవలం లోకాంతరంలో సుఖాన్ని అనుభవించడం మాత్రమేకాక, ఈ లోకంలో కూడా ఎన్నో సుఖాలను అనుభవిస్తూ, చక్కని జీవితాన్ని గడపటానికి అవకాశం ఉంది.

ఉదా :- సృష్టికర్తయైన బ్రహ్మను ఉపాసించడంవల్ల మనకు మంచి ఆహారపదార్థాలనిచ్చి, వాటిద్వారా శరీరంలో శక్తిని కలిగించి అవిచ్ఛిన్నమైన వంశాన్ని కలిగిస్తాడు.

యజ్ఞస్వరూపుడు, జగత్పరిపాలకుడైన శ్రీ మహావిష్ణువు మనం ఆచరించే యజ్ఞోపాసనకు సంతసించి యజ్ఞఫలమైన మనకోరికను సిద్ధింపచేస్తాడు.

యజ్ఞాలలో మనం అగ్ని హోత్రుని ద్వారా హవిర్భాగాలను ఆయా దేవతలకు పంపి వారి అనుగ్రహంగా వర్షాన్ని పొంది సుఖజీవనం చేస్తున్నాం. అంతేకాదు; ఆహారపదార్థాన్ని అనేకదశల్లో పక్వం చేయడానికి కూడా మనకు అగ్ని కావాలి. కాని ఆ అగ్నిని చాలా జాగ్రత్తగా సేవించాలని అలా కాకపోతే అది మనల్ని సర్వనాశనం చేస్తుంది. ఈ వేదం సోదాహరణంగా ఇలా వివరిస్తున్నది.

అగ్ని పెద్దపులిలాంటిది. తన వాడియైన పంజాతోను పళ్ళతోను ఇతరజంతువులను చంపి తినే పెద్దపులి తన పిల్లలను వాటితోనే పెంచి కాపాడుతుంది. అలాగే అగ్నికూడా తనను భక్తితో ఉపాసించే భక్తుల్ని చల్లగా కాపాడుతుంది. అశ్రద్ధచేసేవారిని దహించి నాశనం చేస్తుంది.

సూర్య - చంద్రగమనాలను బట్టి మనకు కాలవివేకం కలుగుతున్నది. అహోరాత్రాలు, పక్షాలు, మాసాలు, ఋతువులు, ఆయనాలు, సంవత్సరాలు, వీటి విభాగం, తిథి వార నక్షత్ర యోగ కరణాలమంచి చెడ్డలను బట్టి శుభాశుభ సమయాలనిర్ణయం, ఇవన్నీ సూర్యునివల్ల కలుగుతున్నాయి.

వాయువు అనుగ్రహం లేకపోతే జీవనమే లేదు. మన శరీరం, మనస్సు ఆరోగ్యంగా ఉండాలంటే వాయుదేవత దయ ఎంతైనా అవసరం.

నీరు ప్రాణాధారమైనది. జలం లేకపోతే ప్రపంచమే లేదు. జలాధిపతి వరుణుడు. వరుణోపాసనకు ఈ వేదంలో చాలా ప్రాధాన్యం ఉంది.

**మతం - తత్త్వం**

యజ్ఞమంటే ఏమిటో కొంచెం తెలుసుకుందాం. "దేవతలను పూజించడం" అని ఆ పదానికి అర్థం. "దేవతలగురించి వారి తృప్తికై - ఏదో ఒక వస్తువును అగ్నిలో హోమం చేయడం" అని తాత్పర్యం.

యజ్ఞంచేసే వ్యక్తికి "యజమానుడు" అని పేరు. చేయించే వారు ఋత్విక్కులు - అంటే నేటి ఉత్తమ పురోహితులవంటివారు. ముఖ్యంగా వీరు నలుగురు. హోత, ఉద్గాత, అధ్వర్యుడు. బ్రహ్మ - అని వీరి పేరు యజ్ఞంలో ఋగ్వేద మంత్రాలను హోత చదువుతాడు. సామవేద మంత్రాలను ఉద్గాత గానం చేస్తాడు. యజుర్వేద మంత్రాలను అధ్వర్యుడు పఠిస్తాడు. అథర్వవేద మంత్రాలను బ్రహ్మ ఉచ్చరిస్తాడు. ఈ నలుగురిలోను అధ్వర్యునిది అగ్రస్థానం. యజ్ఞాన్ని ఏ పొరపాటు లేకుండా జరిపించేవాడు అతడే. పూచీ అంతా అతనిదే. ఏ మాత్రం పొరపాటు జరిగినా ప్రాయశ్చిత్తం చేసుకుంటూ ఉండాలి. వీరు కాక చిన్న చిన్న పనులు చేసే ఋత్విక్కులు చాలా మంది ఉంటారు. అగ్నీధ్రుడు, ప్రతిప్రస్థాత, నేష్ట ఉపద్రష్ట, మొ॥ వారి పేర్లు. అవసరాన్నిబట్టి కొన్ని కొన్ని యాగాలలో పదిహేడుగురు వరకు ఋత్విక్కులు పాల్గొంటారు.

శాస్త్రోక్తమైన పద్ధతిలో వేదికను తయారు చేస్తారు. వేదికకు ఎన్నో కొలతలు ఎన్నో స్వరూపాలు (సందర్భాన్ని బట్టి) ఉంటాయి. "అరణీ" అనే ఒక సాధనంతో మథనంద్వారా (రావి, జువ్వికర్రలతో రాపిడిచేసే విధానం) అగ్నిని పుట్టించి, మంత్రాలతో దానిని వేదికలో ప్రతిష్టించి, ప్రజ్వలింప జేస్తారు.

దేవతలందరికి అగ్ని నోరువంటివాడు. ఆయా దేవతలను ఉద్దేశించి హోమం చేసిన పదార్థాలను అతడు వారికందిస్తాడు వారు తృప్తి పడి యజమానుడు కోరిన కోరికలు చెల్లిస్తారు.

యజ్ఞాలు అనేక విధాలు. ఒక రోజున చేసేవి కొన్ని. రెండు, మూడు, నాలుగు-ఈ విధంగా పన్నెండు రోజులవరకు జరిగించేవి మరి కొన్ని. ఒక సంవత్సరం మొదలు పన్నెండు సంవత్సరాలవరకు ఆచరించే యాగాలు కూడా కొన్ని ఉన్నాయి. వాటిని **"సత్రయాగాలు" "దీర్ఘసత్రాలు"** అని అంటారు. అగ్నిష్టోమం, జ్యోతిష్టోమం, వాజపేయం, పౌండరీకం, రాజసూయం, ఆశ్వమేధం మొ॥ ప్రసిద్ధమైన యాగాలపేర్లు.

సామాన్యంగా ఊరికి బయట ఒక చక్కని శాలను నిర్మించి అందులో యజ్ఞాన్ని జరిపిస్తారు. చిత్రవిచిత్రమైన ప్రక్రియలతోను, మంత్రాలనాదాలతోను, పరమపవిత్రమైన భావనలతోను మైమరపించేదిగా నడుస్తుంది యజ్ఞకర్మ.

సోమపానం చేసిన యజమానిని **"సోమపీథి"** అని అంటారు. సోమరసం దేవతలకు మిక్కిలి ప్రీతికరమైన రసాయనం. అమృతం కంటే కూడా గొప్పదిట. సోమలతను పూజించడం, తీసుకురావడం, చితక గొట్టడం మొ॥ పనులన్నీ మంత్రపూర్వకంగాను నాటకీయంగాను జరుగుతాయి. **"పశ్వాలంభనం"** కూడా ఈ విధంగానే జరుగుతుంది. కొమ్ములు మొలవని మేకపిల్లను తీసుకువచ్చి ఒక కొయ్యకు (దీనికి **"యూపస్తంభం"** అని పేరు) కట్టి, మంత్రాలతో చంపుతారు. తరువాత దానిని కోసి ఆయా భాగాలను-ముఖ్యంగా-వపను హోమం చేస్తారు.

యజ్ఞం చేసిన వ్యక్తిని **"సోమయాజి"** అని పిలుస్తారు. ఆయా యాగవిశేషాలను బట్టి **"దీక్షితులు"**, **"చయనులు"**, **"వాజపేయయాజి"**, **"మహావ్రతయాజి"** మొ॥ బిరుదులతో వ్యవహరించడం కూడా జరుగుతుంది. సోమయాజికి వైదిక సమాజంలో ఎనలేని గౌరవం-మర్యాద లభిస్తుంది. యజ్ఞం అంటే సారాంశం ఇదే.

కృష్ణయజుస్సంహితలోని కాండాలన్నీ ఈ విధమైన యజ్ఞాలప్రక్రియలను వాటికుపయోగించే మంత్రాలను విశదం చేస్తున్నవి.

సక్రమమైన మార్గంలో ఉంచుతే అది నియమం అవుతుంది. నియమాన్ని గట్టి పరుస్తే దీక్ష అవుతుంది. దీక్షను దేవతాపరంగా తీర్చిదిద్దితే యజ్ఞంగా రూపొందుతుంది. మానవులు దేవతలను గౌరవిస్తే, వారు వీరిని సంరక్షిస్తారు. ఈ విధంగా యజ్ఞం వల్ల జన్మకు సార్థకం ఏర్పడుతుంది. ఇహపరాలు రెండూ సిద్ధిస్తాయి. కర్మమార్గం యొక్క రహస్యం ఇదే భగవద్గీతలోని కర్మయోగం అంతా ఈ అంశాన్నే సుబోధంగా చూపించింది.

ఈ సందర్భంలో **పశ్వాలంభనం** (యజ్ఞంలో పశువును చంపడం) గురించి కొన్ని మాటలు చెప్పాల్సి ఉంది. వాస్తవంగా అది వేద విహితమైన కర్మయే. ఒకప్పుడు గొర్రె, ఎద్దు, ఆవు-చివరకు మానవుడు కూడా యజ్ఞ పశువుగా ఉపయోగపడేవాడు. దీనికి చాలా ఆధారాలున్నాయి. కాని చాలా కాలం తరువాత వైదిక సమాజంలో కూడా సంస్కరణలు జరిగాయి. రామానుజులు వైదిక యజ్ఞాన్ని ఇంచుమించు రద్దుచేశారు. మధ్వాచార్యులు వాస్తవమైన పశువును రద్దుచేసి, ఆ స్థానంలో **పిండితో చేసిన పశువును** ప్రవేశ పెట్టారు. దయానందసరస్వతి, శ్రీ పదదామోదర సాత్వలేకర్ మొ॥ నవీన పండితులు వేదంలోని గో, అజ, అశ్వ, నర మొ॥ పదాలకు అర్థం మార్చి వేసి, ఆ పదాలు ఆయా ఔషధులను, ధాన్యాలను బోధిస్తాయని వ్యాఖ్యానించారు. ఇవన్నీ యజ్ఞం పశుహింసలేకుండా జరగడానికి దోహదం చేస్తాయి.

**సాంఘీకాచార వ్యవహారాలు**

ఆనాటి సంఘం యజ్ఞమనే ప్రధానలక్ష్యానికభిముఖంగా నడుస్తుండేది. ఈ యజ్ఞనిర్వహణకు ప్రధానంగా నల్గురు వ్యక్తులు కావాలి. వారే 1. హోత 2. అధ్వర్యుడు 3. ఉద్గాత 4.బ్రహ్మ.

**1. హోత:**

యజ్ఞంలో ఏ సమయంలో ఏ దేవతను ఆహ్వానించి స్తుతించాలో ఆ దేవతనప్పడు ఆహ్వానించి స్తుతిస్తాడు. ఆస్తుతులనే ఋక్కులంటారు. వాటి సమూహమే గదా! ఋగ్వేదం.

**2. అధ్వర్యుడు:**

యజ్ఞానుష్ఠానానికవసరమైన మంత్రభాగాలను పఠించేవాడు అధ్వర్యుడు యజ్ఞంలో ఉపయోగంకోసం ఇతడు పఠించే మంత్ర భాగాలే యజుస్సులు. వాటి కూడిక యజుర్వేదం.

**3. ఉద్గాత:**

యజ్ఞంలో ఆయా సమయాల్లో ఇతడు ఉచ్ఛస్వరంతో కొన్ని మంత్రాలను గానం చేస్తాడు. ఆ మంత్రబాగాలే సామవేదంగా ప్రసిద్ధిని పొందాయి.

**4. బ్రహ్మ:**

యజ్ఞనిర్వహణలో ఇతడు చాలా ముఖ్యుడు. యజ్ఞ నిరీక్షకుడు.

ఆనాటి వారి ఆలోచనలు ఎంత సున్నితమైనవో మనకు ఈ క్రింది ఉదాహరణలో స్పష్టంగా తెలుస్తుంది. అధ్వర్యుడు యజ్ఞం కోసం దర్భలు కోయడానికి అడవికి వెళ్ళాడు. దర్భలను చూచేసరికి అతడికి జాలి కలిగింది. కాని యజ్ఞానికి అవి తప్పనిసరి గదా! వాటితో ఇలా అంటున్నాడు 'ఓ దర్భల్లారా! దేవతలను ఆరాధించడానికి మీరు తప్పనిసరిగా కావాలి. నేను నా ఇల్లు కప్పకోవడానికి మిమ్మల్ని కోరడం లేదు. నా స్వలాభం కోసం మీకు బాధ కలిగించడం లేదు. రాజాజ్ఞకు లోబడి భృత్యుడు గ్రామాల్లో ప్రజలదగ్గర డబ్బును వసూలు చేసి రాజుకు సమర్పించినట్లు, యజ్ఞం కోసం మిమ్మల్ని ఛేదిస్తున్నాను. మళ్లా వర్షానికి మీరు మళ్ళీ శాఖోపశాఖలుగా విస్తరించాలి. అలా మీరు ఎదగడానికి అనుకూలంగానే కోస్తున్నాను.

ఆనాటి సంఘంలో స్త్రీకి ఎంతో గౌరవస్థానమున్నది. పురుషుడు స్త్రీతోకూడి యజ్ఞాన్నాచరించవలెనే గాని ఒంటరిగా చేయడానికి అధికారంలేదు. కనుకనే అర్ధాంగి అనేపదం సార్థకమైంది.

యజ్ఞాచరణంవల్ల ముసలితనం రాదు. ఆయుష్షం పెరుగుతుంది. ఈ రహస్యం ఆనాటివారికి బాగా తెలుసు. కాబట్టే వారు ఎప్పుడూ యజ్ఞాలనా చరిస్తూ మంచి పటుత్వంతో ఎన్నో వేలసంవత్సరాలు జీవించేవాళ్ళు.

మాసవ్యవహారం ఆనాడు ఇంకోరకంగా ఉండేది. ఇప్పుడు మనం చైత్రం, వైశాఖం అని మాసాలను వ్యవహరిస్తున్నాం.

ఆనాటి వ్యవహారం ఇలా ఉండేది (4-4-11).

| | | | | |
|---|---|---|---|---|
| మధు | - మాధవమాసం | - చైత్ర | - వైశాఖాలు | - వసంతఋతువు |
| శుక్రం | - శుచి | - జ్యేష్ఠ | - ఆషాఢాలు | - గ్రీష్మర్తువు |
| నభ | - నభస్యం | - శ్రావణ | - భాద్రపదాలు | - వర్షర్తువు |
| ఇషం | - ఊర్జం | - ఆశ్వయుజ | - కార్తీకాలు | - శరదృతువు |
| సహం | - సహస్యం | - మార్గశిర | - పుష్యాలు | - హేమంతఋతువు |
| తపం | - తపస్యం | - మఘ | - ఫాల్గుణాలు | - శిశిరఋతువు |

**కవితాసౌందర్యం:**

యజుర్వేదంలో ముఖ్యంగా యజ్ఞం చేసేటప్పుడు ఉచ్చరించవలసిన మంత్రాలు అధికంగా ఉన్నాయి. యజ్ఞం చేయడానికి కావలసిన వివిధవస్తువులను గురించిన మంత్రాలూ ఉన్నాయి. ఉదాహరణకు - యజ్ఞంకోసం పాలు కావాలి. పాలు తీయడానికి ఆవు, దూడ అవసరం దూడను ఆవునుంచి దూరం చేయడానికి ఒక కర్ర, దూడను కట్టడానికి పలుపు, గుంజ కావాలి. వీటికి ప్రత్యేకంగా మంత్రాలున్నాయి.

## శుక్లయజుస్సంహిత

**పరిచయం:**

యజుర్వేదంలో ఒక ప్రధానశాఖ శుక్లయజుశ్శాఖ. కృష్ణ యజుర్వేదంలాగా ఇది కూడా యజ్ఞయాగాదులనాచరించడానికి ఉపయోగపడుతుంది.

**శుక్లయజుస్సంహిత:**

ఈ సంహిత యజ్ఞక్రియల్లో ఉపయోగింపబడే మంత్రాలు, అర్థవాదాలు మాత్రమే ఉన్నాయి. ఇందులో కృష్ణయజుస్సంహితలో లాగా బ్రాహ్మణభాగాలు కలసి ఉండవు. అవి వేరే బ్రాహ్మణ గ్రంథాలుగానే ఉన్నాయి. అందువల్ల ఇందులోని విషయాలు విడివిడిగా ఉండి పాఠకులకు బుద్ధివ్యామోహాన్ని కలిగించకుండా విశదంగా ఉంటాయి. కనుకనే ఈ వైశద్యాన్ని తెలియచేసే 'శుక్ల' పదాన్ని చేర్చి దీన్ని **'శుక్లయజుర్వేద'** మని అన్నారు.

## శాఖలు - విభాగం

**మొత్తం శాఖలు:**

శుక్లయజుస్సంహితలోని శాఖలనుగురించి ఎన్నో మతభేదాలు కనబడుతున్నాయి. ప్రతిజ్ఞాపరిశిష్ట - వాయు (6-61) బ్రహ్మాండ పురాణాల్లోను (6-35) చరణవ్యూహాల్లోను, సాయణభాష్యంలోను ఎన్నో తేడాలు గలపేర్లు చెప్పబడ్డాయి.కాని ఈ సందర్భంలో ప్రతిజ్ఞాపరిశిష్టంలో ఇచ్చిన విభాగం బాగున్న దనిపిస్తుంది. దాన్నను సరించి 1.జాబాల 2.బౌధేయ 3.కాణ్వ 4.మాధ్యందిన 5.శాపేయ 6.తాపాయనీయ 7.కాపోల 8.పౌండ్రవత్స 9.ఆవటిక 10.పరమావటిక 11.పారశర(రీయ) 12.వైనతేయ(వైరేయ) 13.వ్తే (వే) ధేయ 14.కౌన్తేయ (కాత్యాయనీయ) 15.బైజావాపభేదంతో 15 ప్రధాన శాఖలున్నాయని ఇవిగాక ఔధేయ, గాలవశాఖలను కూడ కలిపి 17 శాఖలంటారు కొందరు. ఇవే పేర్లు ఇతరగ్రంథాల్లో కొంచెం మార్పుతో పేర్కొనబడ్డాయి. వీటిలో కొన్నింటికి ఉపశాఖలు కూడా ఉన్నాయి.

పైన పేర్కొనబడ్డ జాబాలశాఖకు 26 ఉపశాఖలున్నాయి. గాలవ శాఖను ఒప్పకొనే వారిపక్షంలో దాని ఉపశాఖలు ఇరవైనాలుగు.

**ఇప్పుడు దొరికేవి:**

శుక్లయజుస్సంహితలో ప్రస్తుతం దొరికేవి రెండు శాఖలు. 1. కాణ్వశాఖ 2. మాధ్యందినశాఖ. ఈ రెండు శాఖల్లో కాణ్వశాఖ దక్షినభారతంలోను మాధ్యందిన శాఖ ఉత్తరదేశంలోను ప్రచారంలో ఉన్నది.

**సంహితావిభాగం:**

1. కాణ్వసంహితలో 40 అధ్యాయాలు, 328 అనువాకాలు, 2086 మంత్రాలు ఉన్నాయి.

2. మాధ్యందిన సంహితలో 40 అధ్యాయాలు 303 అనువాకాలు, 1975 మంత్రకండికలు, 3,988 మంత్రాలు, 29,625 శబ్దాలు, 88,875 అక్షరాలు ఉన్నాయి. ఇలా మాధ్యందినసంహితకంటే కాణ్వసంహితలో 111 మంత్రాలు, 25 అనువాకాలు ఎక్కువగా కనపడతాయి.

| అధ్యాయం | మంత్రకండికలు | మంత్రాలు | అధ్యాయం | మంత్రకండికలు | మంత్రాలు | అధ్యాయం | మంత్రకండికలు | మంత్రాలు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 31 | 137 | 15 | 65 | 136 | 28 | 46 | 50 |
| 2 | 34 | 95 | 16 | 66 | 280 | 29 | 60 | 60 |
| 3 | 63 | 79 | 17 | 99 | 106 | 30 | 22 | 177 |
| 4 | 37 | 82 | 18 | 77 | 89 | 31 | 22 | 22 |
| 5 | 43 | 150 | 19 | 95 | 120 | 32 | 16 | 16 |
| 6 | 37 | 117 | 20 | 90 | 100 | 33 | 97 | 97 |
| 7 | 48 | 140 | 21 | 61 | 16 | 34 | 58 | 58 |
| 8 | 63 | 150 | 22 | 34 | 267 | 35 | 22 | 28 |
| 9 | 40 | 117 | 23 | 65 | 83 | 36 | 24 | 24 |
| 10 | 34 | 139 | 24 | 40 | 40 | 37 | 21 | 55 |
| 11 | 83 | 122 | 25 | 47 | 50 | 38 | 28 | 75 |
| 12 | 117 | 129 | 26 | 26 | 62 | 39 | 13 | 116 |
| 13 | 58 | 132 | 27 | 45 | 45 | 40 | 17 | 17 |
| 14 | 31 | 165 | | | | | | |
| | **719** | **1,754** | | **810** | **1,439** | | **446** | **795** |
| | | | | | **మొత్తం** | | **1,975** | **3,988** |

మొత్తం 40 అధ్యాయాలు, 1975 మంత్రకండికలు, 3,988 మంత్రాలు.

**మంత్ర ద్రష్టలగు మహర్షులు:**

1. ప్రజా పతి
2. దధ్యంగుడు
3. యాజ్ఞవల్క్యుడు
4. పరమేష్ఠి
5. నారాయణుడు
6. వరుణుడు
7. బృహస్పతి
8. వివస్వతుడు

**దేవతలు:**

1. అగ్ని
2. ప్రజాపతి
3. విష్ణువు
4. ఇంద్రుడు
5. సవిత - సూర్యుడు
6. మిత్రావరుణులు
7. సోముడు
8. రుద్రుడు
9. అశ్వినులు
10. వాయువు
11. మరుత్తులు
12. ద్యావాపృథువులు

13. అదితి 14. చంద్రుడు 15. బృహస్పతి
16. సినీవాలి

**మతం:**

మతం అనేపదం మను=అవబోధన అనే ధాతువునుంచి ఏర్పడింది. ఇష్టమైన సిద్ధాంతానికి మతం అనే వ్యవహారం ఉంది. కొందరు సంప్రదాయమనే అర్థంలో మతశబ్దాన్ని ప్రయోగిస్తున్నారు. ఎవరెలా చెప్పినా దు:ఖనివృత్తి కోసం, సుఖప్రాప్తి కోసం ఒక మార్గం మంచిదని నమ్మి, శ్రద్ధతో విశ్వాసంతో కొంతమంది దాన్ని అనుసరిస్తూ చేసుకున్న నిర్ణయానికే మతమని పేరు.

ఆనాటివారు తమకోరికలను నెరవేర్చుకోవడానికి, జీవితంలో విజయాన్ని సాధించడానికి యజ్ఞాన్ని ప్రధానసాధనంగా భావించారు. శుక్ల యజుర్వేదంలో ఈ దృష్టి మనకు ఎక్కువగా కనపడుతున్నది. కనుకనే అప్పటివారి జీవితం యజ్ఞమయంగా గోచరిస్తుంది.

**ఆచారాలు:**

పశువుల్లో ఎక్కువ సత్వగుణం కలది ఆవు. హిందువుల్లో గోపూజ సనాతనమైన ఆచారం. ఆనాటినుంచి ఈనాటివరకు బారతీయులకు గోవు ఆరాధనీయమైంది. సకలశుభాలను ఇచ్చే గోవులను పూజించడం, తద్వారా అనేక ప్రయోజనాలను పొందడమనే ఆచారం ఈ సంహితలో మనం చాలా చోట్ల చూడవచ్చు. అగ్న్యుప స్థానసందర్భంలో ఒక మంత్రం చూడండి:

"ఓ గోవులారా! పాలు నెయ్యి మొ॥ ఆహారాన్నిస్తున్నారు కాబట్టి మీరు అన్నస్వరూపాలు. మీ అనుగ్రహంవల్ల నేను ఆహారాన్ని పొందుతాను. మీరు పూజింపదగినవారు మిమ్ములను పూజించి నేను కూడ ఈ సమాజంలో గౌరవాన్ని పొందుతాను. మీలో పదిరకాలవీర్యాలున్నాయి. మీ సేవ మమ్మల్ని వీర్యవంతుల్ని చేస్తుంది. మీరు బలరూపులు. మీ అనుగ్రహంవల్ల మేమూ బలవంతులమౌతాం మీ పాలు, నెయ్యి మొ॥ వాటిద్వారా మేమనేక ధనధాన్యాలను పొందుతాం".

పెండ్లికాని కన్యలు ఆ రోజుల్లో మంచిభర్త దొరకడం కోసం దివ్యమైన సువాసనలు గలత్రినేత్రుణ్ణి ఇలా స్తుతిచేస్తూ ఆరాధించడం ఒక ఆచారం :

"నీ దయవల్ల నాకు పెండ్లైనా, పుట్టింటివారినుంచి విడిపోయి, మళ్లా భర్తనుంచి ఎన్నటికి విడిపోకుండా, ఆ గోత్రంతో ఆయన ఇంట్లోనే సుఖంగా ఉంటాను".

**సృష్టి:**

ఈ జగత్తు ఎలా పుట్టింది ? ఎప్పుడు పుట్టింది ? దేని నుంచి పుట్టిందని తత్త్వశాస్త్రాల్లో ఇప్పటికి సిగపట్లు పడుతూనే ఉన్నారు. శుక్ల యజుస్సంహిత యజ్ఞస్వరూపుడైన ప్రజాపతి నుంచి ఈ జగత్తు పుడుతున్నట్లు స్థిరంగా ఉన్నట్లు స్పష్టంగా చెబుతున్నది. (1.6).

భగవంతునికంటె ఇతరులెవ్వరు భూత - భవిష్య - ద్వర్తమాన కాలాల్లో విభిన్న నామరూపవిశిష్టమైన ఈ విశ్వాన్ని సృష్టించడానికి, నడపడానికి, సంహరించడానికి సమర్థులు కాదని వారు తెలుసుకున్నారు (10.20).

**ప్రజలు:**

ఆ కాలంలో, ఆ దేశంలో నివసించిన ప్రజలు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిశూద్రులని ఐదు జాతులుగా విభజింప బడ్డారు. అతి శూద్రులే నిషాదులుగా కూడ వ్యవహరింపబడేవారు. అటవికులు ఈ జాతికి చెందినవారని భావింపవచ్చు శరీరావయవాలలో శిరస్సు ప్రధానమైనట్లు, ఆ జాతులలో బ్రాహ్మణజాతి ముఖ్యమైందిగా ఉండేది. అధ్యాపనం వీరి ముఖ్య కర్తవ్యము. యజ్ఞాలను నిర్వహించడం, ఆధ్యాత్మిక బోధనలు చేయడం వారి కర్తవ్యాలు. ప్రజలను అన్ని విధాలరక్షించడం, సుఖాలను కలుగజేయడం క్షత్రీయజాతి కర్తవ్యం. ధనాధిపతులై కృషి, వాణిజ్యాలను చేస్తూధనాలను నిలువచేసి యజ్ఞాది కర్మలకు అవసరమైనప్పడు ఇవ్వడం వైశ్యజాతి కర్తవ్యం. లోహాలను కరిగించి పాత్రలు మొ॥ వాటిని తయారుచేయడం, వడ్రంగం, కుమ్మరం, మొ॥ వృత్తులను చేస్తూ పై వర్ణాలవారిని ఉపచరించడం శూద్రజాతి కర్తవ్యం. నిషాదులు గూడ పరిచరణాదివృత్తులనే చేసేవారు (14-9) స్వదేశాభిమానం, స్వజాత్యభిమానం వారిలో ఎక్కువగా ఉండేది.

**ఆశ్రమాలు:**

బ్రహ్మచర్యం గార్హస్థ్యం (గృహస్థాశ్రమం), వానప్రస్థం, సన్యాసం అనే నాల్గు ఆశ్రమాలను అప్పటి జనులు అనుసరించేవారు. ఉపనయనమైన వటువు విద్యాభ్యాససమయంలో బ్రహ్మచర్యం అవలంబించేవాడు. విద్యాభ్యాసం గురుకులంలో జరిగేది. అందులో గురువులు దైనందిన జీవనానికి అవసరమైన విద్యను వారివారి ధారణాశక్తిననుసరించి బోధించేవారు (7-36,-8).

**సాంఘీక పరిస్థితులు:**

ఇప్పటిలాగానే అప్పడు కూడ సంఘంలో అనేక ప్రవృత్తులు గల మనుష్యులుండేవారు. అనేక వృత్తులతో వారు జీవనం చేసేవారు. స్వార్థపరులు,

ఉద్దండులు, దుష్టులు (5-24), బారులు, చోరులు, బందిపోట్లు, వంచకులు (16-23; 4-34),లోభులు మొ॥ వారు చాలా మంది జనులను బాధించేవారు.

కుటుంబంలో పెద్ద యజమాని అని పిలువబడేవాడు. సమిష్టి కుంటుంబంలో తండ్రే పెద్ద. తల్లి యజమానురాలుగా పిలువ బడేది. కుటుంబసభ్యుడేదైనా పని చేయాలంటే ఇతర కుటుంబసభ్యులఅనుమతి తీసుకోవలసి వచ్చేది (4-20). దినకృత్యాలలో సహాయానికై దాసదాసీజనులుండేవారు. గృహయజమాని దాసితో సంగమించినా, గృహయజమానురాలు దాసుని కలిసినా వంశక్షయ మౌతుందని అప్పటివారి విశ్వాసం (20-30,31).

జూదం, సురాపానం మొ॥ దురభ్యాసాలప్పడు కూడా ఉన్నాయి. సుర, సోమం అనే రెండు విధాలమద్యాలు వారు సేవించేవారు (19-7). దానశీలురైన పురుషులు సంఘంలో గౌరవింపబడేవారు (3-30).

బలవంతులైన కొందరు కొంతమందిచేత వెట్టిచాకిరీ చేయించుకొనేవారు (8-44). సామాన్యంగా విజాతీయులనీ విధంగా ఉపయోగించుకొనేవారు.

**రాజకీయ పరిస్థితులు :**

రాజుకు సహాయకులుగా ఉండటంకోసం ప్రజలలో ముఖ్యులైనవారు రాజ్యాధికారులుగా ఎన్నుకోబడేవారు (9-3). ఈ అధికారులు మొత్తం 27 మంది ఉండే వారు. వీరు బ్రాహ్మణక్షత్రియ వైశ్యులనే మూడు వర్ణాలకు ప్రతినిధులుగా ఉండేవారు (9-7). 'రాజార్యసభ', 'విద్యార్యసభ', 'ధర్మార్యసభ' అనే మూడు సభలుండేవి. అందులో ఒక్కొక్కసభలో తొమ్మిదిమంది సభ్యులుండేవారు (9-30). ఈ సభలలో రాష్ట్రోన్నతికోసం అనేక (యోజనలు) ప్రణాళికలు చేయబడుతుండేవి (9-13).

ముఖ్యమంత్రి, న్యాయమంత్రి, అర్థమంత్రి, పురోహితుడు, విదేశమంత్రి, విద్యామంత్రి, ఉద్యోగవ్యాపారమంత్రి, సేనామంత్రి అనే మంత్రులుండేవారు (9-27). సేనామంత్రే సేనాపతి అని గూడ సిలువబడేవాడు. అతడు రాజుకు కోశాన్ని (ధనాన్ని) సేనను సంపాదించి పెట్టేవాడు (9-5). భూసేన, జలసేన, అని సైన్యం రెండు రకాలుగా ఉండేది (20-41).

**కృషి (వ్యవసాయం) :**

వ్యవసాయం అప్పటి ముఖ్యవృత్తులలో ఒకటి. నాగలికి ఎద్దులను కట్టి భూమిని దున్నడం (12-67), ఎత్తుపల్లాలు లేకుండ భూమిని చదును

చేయడం (12-69), బంజరుభూములను సాగులోనికి తేవడం (16-33) వారికి తెలుసు. విత్తనాలు నాటడం (12-68), పండిన చేలనుకోయడం, ధాన్యాన్ని గడ్డినుంచి వేరు చేయడం, ధాన్యాన్ని దంచి బియ్యం చేయడం గూడ వారికి తెలుసు (19-6).

యవలు, వ్రీహులు, ఖల్వములు, ప్రియంగువులు, అణువులు, శ్యామాకములు, నీవారములు, గోధుమలు, మసూరములు, మినుములు, నువ్వులు, పెసలు, శనగలు మొ॥ పంటలను పండించే వారు (18-12).

వ్యవసాయానికి నీటిని చెరువుల్లో, తటాకాల్లోను నిలువచేసేవారు. నదులకు కట్టలు కట్టి నీటిని నిలువజేయడం కూడ వారికి తెలుసు. చిన్న చిన్న కాలువలను త్రవ్వి, నదుల, తటాకాలనీటిని వ్యవసాయక్షేత్రాలకు తెచ్చుకొనేవారు (16-37).

**ప్రయాణసాధనాలు:**

గుఱ్ఱాలచేత, ఎద్దులచేత లాగబడే బండ్లు భూప్రయాణానికి ఎక్కువగా ఉపయోగపడేవి (14-10). రాజులకు ప్రయాణసాధనాలుగా, యుద్ధసాధనాలుగా రథాలుపయోగపడేవి (16-27). నీటిలో ప్రయాణానికి చిన్న పెద్దనౌకలు ఉపయోగింపబడేవి (16-42). గుర్రం, ఒంటె మొదలైన జంతువులు గూడ ప్రయాణసాధనాలుగా ఉపయోగింపబడేవి.

**వృత్తులు:**

వడ్రంగం, రథాలు చేయడం, కుమ్మరం, కమ్మరం, వేట, వస్త్రాలను నేయడం మొ॥ అనేక వృత్తులలో జనులు జీవించేవారు. కుక్కలకు శిక్షణనివ్వడం, దాస్యం, గృహాదిసంరక్షణం మొదలైనవి గూడ అప్పటి జనులచేత వృత్తులుగా గ్రహింపబడేవి (16-27). శిల్పం గూడ ఆనాడు ప్రసిద్ధగాంచింది. రహస్యస్థావరాలను నిర్మించడం, గుహలను తయారుచేయడం, చక్రాదులను నిర్మించడం, అందమైన శయనాగారాలను తయారుచేయడం, అనేక రకాలైన ఇళ్లను నిర్మించడం మొదలైన శిల్పాలలో వారు నేర్పరులు (16-45). కట్టెలను కొట్టి జీవించేవారూ అప్పుడు ఉన్నారు (16x46).

ఉన్నినిచ్చే గొర్రెలను పెంచి వాటి రోమాలతో దారం తయారుచేసేవారు. అలాటి దారాలతో నేసిన ఉన్నిదుస్తులను ధరించేవారు. (13-50).

**లోహాలు-వస్తువులు:**

బంగారం, ఇనుము, సీసం, తగరం, వెండి మొ॥ లోహాలతో

తయారుచేయబడిన పాత్రలను, వస్తువులను, వారుపయోగించేవారు (18-13). మట్టిపాత్రలను కూడ ఉపయోగించారు. యజ్ఞపాత్రలు కొయ్యతో చేయబడేవి (18-21). బంగారం, వెండి ఆభరణాలనుపయోగించేవారు.

**వైద్యం:**

ఆనాడు ఆయుర్వేదం ఎక్కువ ప్రచారంలో ఉంది. వాజీకరణానికి, స్వస్థతకు, సౌమ్యతకు, ఉత్సాహం పెరగడానికి, ప్రాణశక్తిని పెంపొందించడానికి అనేకాలైన ఔషధాలు (12-81) ప్రచారంలో ఉండేవి.

**విజ్ఞానాలు:**

నేటిలాగా నాడు కూడ పలువిధాలైన విజ్ఞాన శాస్త్రాలుండేవి. ఆయా శాస్త్రాల్లో నిపుణులుండేవారు. కూపవిద్య, జలగర్త నిర్మాణం, అభ్ర (ఖగోళ) విజ్ఞానం, ఆతప (సూర్యరశ్మి) విజ్ఞానం, మేఘవిజ్ఞానం, విద్యుద్విజ్ఞానం, వర్షవిజ్ఞానం, వర్షనివారణం, వాత (గాలి) విజ్ఞానం, గృహనిర్మాణం, సికతా (ఇసుక, మట్టి) విజ్ఞానం, ప్రవాహవిజ్ఞానం, అంతర్జలవిజ్ఞానం, శంఖాదినిధివిజ్ఞానం, భూవిజ్ఞానం, పాంసు (బురద) విజ్ఞానం, సూక్ష్మరజోవిజ్ఞానం, అదృశ్యతత్త్వ విజ్ఞానం, దృశ్యతత్త్వ విజ్ఞానం, పృథివీ విజ్ఞానం, బడబానలవిజ్ఞానం, సోమాద్యోషధీవిజ్ఞానం, నౌకానిర్మాణవిజ్ఞానం మొదలైన అనేక విజ్ఞానాలు ఆనాడు ఉన్నాయి (16.35-46).

**సంఖ్యామానం - గణితం:**

ఇలాంటి విజ్ఞానాల్లో విశేషించి పేర్కొనదగింది గణితం. ఇప్పటి సంఖ్యామానాన్ని మించిన సంఖ్యామానం అపుడు ప్రచారంలో ఉంది. ఇపుడు మన సంఖ్యామానం కోటివరకే. పెద్దసంఖ్య కోటియే. కాని అప్పుడో లక్షకోట్లవరకు సంఖ్యామానం ఉండేది. అప్పటి సంఖ్యలు దశ (10) శత (100) సహస్ర (1,000) అయుత (10,000) నియుత (1,00,000) ప్రయుత (10,00,000) అద్బుద (1,00,00,000) న్యద్బుద (10,00,00,000) సముద్ర (1,00,00,00,000) మధ్య (10,00,00,00,000) అంత (1,00,00,00,00,000) పరార్ధం (10,00,00,00,00,000)లు. ఇందులో నియుతం లక్షకు, అద్బుదం కోటికి, పరార్ధం లక్షకోట్లకు సమానం (17-2). కూడిక, తీసివేత, గుణకారం, భాగాహారం మొ॥ గణిత ప్రక్రియలన్నీ వారికి బాగా తెలుసు (13-24,25).

అనేక రకాలైన ఇప్పడున్న కౄరమృగాలు, పశువులు, పక్షులు, జలచరాలు, కీటకాలు, సర్పాలు, ఫలములు అప్పడున్నట్లు తెలియుచున్నది.

# సామసంహిత
## (సామవేదం)

**పరిచయం :**

సామాన్యంగా వేసే లెక్కలో సామవేదం మూడోదైనా, ఋగ్వేదంతో దీనికున్న సన్నిహితసంబంధాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు, ఋగ్వేదం తరువాత రెండవస్థానం సామవేదానికే లభిస్తుంది. చారిత్రికంగా దీనికంత ప్రాధాన్యం లేదు. ఎందువల్లనంటే ఇందులో మంత్రాలు ఎక్కువభాగం ఋగ్వేదంలోని ఎనిమిది తొమ్మిది మండలాలనుంచే స్వీకరింపబడ్డాయి.

సామవేదం కూడా యజుర్వేదంలాగా యజ్ఞాచరణంలో బాగా ఉపయోగపడుతుంది. ఎక్కువగా ఇందులోని మంత్రాలు సోమయాగంలో ఉద్గాతలచేత గానం చేయబడతాయి.

**సామ అంటే ఏమిటి ?**

**'సామ'** అనే పదానికి గానమని అర్థం. ఋక్కులే రాగ బద్దంగా గానం చేయబడితే సామలని వ్యవహరించబడతాయి. అర్థాన్ననుసరించి పాదబద్ధంగా ఉండే మంత్రానికి 'ఋక్కు' అని, అదే ఋక్కు స్వరబద్ధమై స్తోభవర్ణాలతో కలిపి గానం చేయబడేటప్పుడు సామ అనబడుతుందని, జైమిని **'గీతిమ సామాఖ్యా'** (మీ.ద.2.1.36) అని సూత్రీకరించాడు. ఇందువల్లనే ఋక్కునుంచే సామపుట్టిందని, రాగానికి ఋక్కే మూలమనీ పండితులు చెబుతారు.

**శాఖలు-విభాగం :**

**మొత్తం శాఖలు :**

సామవేదానికి వెయ్యి శాఖలున్నట్లు మహా బాష్యకారుడైన పతంజలి ద్వార తెలియుచున్నది.

సామవేదానికి వెయ్యిశాఖలున్నట్లు 'దివ్యావదాన' మనే బౌద్ధ గ్రంథం కూడా ఇలా పేర్కొంటున్నది.

| | | | |
|---|---|---|---|
| 1. శీలవల్కా: పంచవింశతి: | 25 | 5. లౌకాక్షాశ్చత్వారింశత్ | 40 |
| 2. కౌథుమానాం శతం | 100 | 6. బ్రహ్మసమానాం శతం | 100 |
| 3. మహాసమానాం పంచశతాని | 500 | 7.మహాయాజికానాంశతం | 100 |

4. సాత్యముగ్రాణాం శతం 100 8. సమస్త వేదానాం శతం 100

**మొత్తం 1065 శాఖలు.**

**ఇప్పుడు దొరుకుతున్నవి :**

ఇప్పుడు రాణాయనీయ, కౌథుమ, జైమినీయ శాఖలు మూడు మాత్రం దొరుకుతున్నాయి. గౌతమశాఖకూడా మనదేశంలో ఏదో భాగంలో ఉండేదని చెబుతారు. మూడు వందలసంవత్సరాలకు పూర్వం శార్దూలశాఖ ఉన్నదని, తరువాత నశించిపోయిందనీ వేద పండితులు చెబుతున్నారు.

ఈ మంత్రాల్లో చాలాభాగం ఋక్సంహిత ఎనిమిది తొమ్మిది మండలాల్లోనుంచి తీసుకోబడ్డ ఋక్కులే ఉన్నాయి. అవి సుమారు 1503 ఉంటాయని కొందరు విమర్శకులఅభిప్రాయం. ఋగ్వేదంలో కనపడకుండా కేవలం సామవేదంలోనే స్వతంత్రంగా ఉన్నమంత్రాలసంఖ్యను గురించి కూడ అభిప్రాయభేదాలున్నాయి. కొందరు ఇవి 99 ఋక్కులంటే వింటర్నిజ్ ప్రభృతులు 75 అంటున్నారు.

**సంహిత-విభాగం:**

సామసంహిత పూర్వార్చికమని, ఉత్తరార్చికమని రెండుగా విభజింపబడింది. ఋక్కుల సమూహానికే 'ఆర్చిక' మని పేరు. పూర్వార్చికంలో ఆరు ప్రపాఠకాలున్నాయి.

**ఉత్తరార్చికంలో తొమ్మిది ప్రపాఠకాలున్నాయి.**

| పూర్వార్చికం | | | ఉత్తరార్చికం | | |
|---|---|---|---|---|---|
| ప్రపాఠకాలు | దశతులు | మంత్రాలు | ప్రపాఠకాలు | దశతులు | మంత్రాలు |
| 1 | 10 | 96 | 1 | 12 | 124 |
| 2 | 10 | 97 | 2 | 12 | 111 |
| 3 | 10 | 99 | 3 | 14 | 145 |
| 4 | 10 | 98 | 4 | 13 | 142 |
| 5 | 10 | 96 | 5 | 21 | 170 |
| 6 | 9 | 99 | 6 | 15 | 142 |
| | | | 7 | 12 | 128 |
| | | | 8 | 13 | 147 |
| | | | 9 | 8 | 111 |
| **మొత్తం 6** | **59** | **585** | **9** | **120** | **1220** |

**శాఖలు - దేశవ్యాప్తి:**

సామసంహితను ప్రచారం చేసినవాళ్లల్లో ముఖ్యుడు జైమిని ఈయన వేదవ్యాసుని ద్వారా సామవేదాన్ని అధ్యయనం చేశాడు. ఇతని జన్మస్థానం ద్వైతవనం (వై.వా.ఇ.240) జైమిని తన కుమారుడైన సుమన్తునికి సామవేదాన్ని బోధించాడు. సుమన్తుని ద్వారా అతని కొడుకు 'సుత్త్వ', సుత్త్వ ద్వారా అతని కుమారుడు 'సుకర్మ' ఈ వేదాన్ని అధ్యయనం చేసి పరంపరను కాపాడారు.

**మహర్షులు:**

సామ సంహితను దర్శించిన మహారుషులు నూటయాభై మందికి పైగా ఉన్నారు. అందులో ముఖ్యులు

| | | | |
|---|---|---|---|
| 1.వసిష్టుడు | 2. వాసుదేవుడు | 3.భరద్వాజుడు | 4.మేదాధిపతి |
| 5.కణ్వుడు | 6.విశ్వామిత్రుడు | 7.గోతముడు | 8.శునఃశేపుడు |
| 9.సౌభరి | 10. జమదగ్ని | 11. ప్రస్కణ్వుడు | 12. నృమేధుడు |
| 13. ప్రాగాథుడు | | 14. కశ్యపుడు | 15. రేభుడు |
| 16. అత్రి | | 17. వాలఖిల్యులు | |

**దేవతలు:**

**1.అగ్ని:**

ఇతని స్థానం భూమి, ఇతడు ప్రత్యక్షదైవం. జ్వాలారూపుడు. యజ్ఞవేదిక ఇతనికి పవిత్రాసనం. ఇతడు దేవతలందరికి దూత. వారిని పిలిచి కూర్చోబెట్టి హవిస్సులను (అన్నం, నెయ్యి, పాలు మొ॥ వస్తువులు) వారికందిస్తాడు. తేజస్సు, బలం, ఆయుర్దాయం, ఆరోగ్యం మొ॥ లాభాలను మానవులకు సమకూరుస్తాడు. వైదిక దేవతలలో ఇంద్రుని తరువాత అగ్నికే ప్రాధాన్యం.

**విశేషాలు:**

భరద్వాజ మహర్షి అగ్నిని ఈ విధంగా స్తుతించాడు.

1. అగ్నిదేవా ! నేనుచేసే స్తుతులకు సంతసించి, దేవతలకు హవిస్సులను అందించడానికి, స్వయంగా తినడానికి ఈ యజ్ఞానికి దయచేయి ! ఈ దర్భాసనంమీద కూర్చో!

2, అగ్ని ! దేవతలందరినీ పిలిచి యజ్ఞానికి తీసుకొనివచ్చే వాడవు నీవే. ఆ పని

చేయడానికి దేవతలు యజమాని (యాగం చేసేవాడు) ద్వారా నిన్ను పురమాయించారు సుమా! (పూ.1.1.1-2).

**2. ఇంద్రుడు:**

ఇతని స్థానం ఆకాశం, వైదికదేవతలందరకు ఇతడు తలమానికం. దివ్యరూపుడు. సోమపానమంటే ఇతనికి మహాప్రీతి. ఇతనికి అమోఘమైన వజ్రాయుధం ఉంది. దధీచి ఎముకలతో అది తయారయింది. దీనితో ఇంద్రుడు వేలకొలది రాక్షసులను సంహరిస్తాడు. వర్షాన్ని, కాంతిని లోకానికి ప్రసాదించడం, సకలైశ్వర్యాలను మానవులకు కలుగచేయడం ఇతని ముఖ్యకార్యాలు. ఇతనికి బంగారు రథం సలక్షణమైన గుఱ్ఱాలు ఉన్నాయి. ఇంద్రుడు లేని యజ్ఞం అంటూ ఉండదు. కనుకనే “దేవరాజు” అనే ఇతని బిరుదం సార్థకం.

**విశేషాలు :**

శ్రుతకక్షుడనే ఋషి ఇంద్రుని ఇలా స్తుతించాడు :

1. ఓ ఋత్విక్కులారా ! ఇంద్రుడు సోమరసాన్ని మిక్కిలి ప్రీతితో త్రాగుతాడు. మన శత్రువులను సంహరిస్తాడు. అతడు జ్ఞానరాశి, ధనరాశులను కూడా సమకూరుస్తాడు. అతణ్ణి బాగా స్తోత్రం చెయ్యండి (పూ.2.5.1-1).

గోతముడు ఇంద్రుని వజ్రాయుధాన్ని గురించి ఇలా చెప్పాడు :

1. ఒకప్పుడు రాక్షసులు విజృంభించి ఋషులను హింసించారు. బాధలుపడి చనిపోయిన ఋషులలో దధీచి ఒకడు. అతని ఎముకలు చాలా శక్తిగలవి. వానితో ఇంద్రుడు వజ్రాయుధాన్ని తయారు చేయించి ఎనిమిదివందల పదిమంది  రాక్షసులను తునాతునకలు చేశాడు (పూ.2.7.5).

విశ్వామిత్రుడు మొ॥ కొందరు ఋషులు ఇంద్రుణ్ణి గూర్చి ఇలా చమత్కరించారు :

1. ఇంద్రా ! స్తోత్రాలు నీకు ఆనందాన్ని కలిగిస్తాయి. నీవు అన్నపతివి (అందరకు అన్నం కలిగించేవాడు). నీకు సొగసైన గుఱ్ఱాలు ఉన్నాయి.

**3. సోమం :**

దీని స్థానం భూమి. వాస్తవంగా ఇది ఒకానొక లత. ఉత్తర భారతదేశపు పర్వతాలలో విశేషంగా దొరుకుతుంది. ‘మూజవం’ అనే కొండమీద బాగా

పెరుగుతుందని ప్రతీతి. రాతిపలకలతో చితక్కొట్టి దీని రసాన్ని పిండుతారు. దాన్ని వడబోస్తారు. వడబోసిన సోమరసానికి 'పవమానం' అని పేరు. లతను, రసాన్ని అధిదేవతగా భావించిన దేవుణ్ణి కలిపి ఏకంగా "సోమం" లేక "పవమానం" అని వ్యవహరించడం వైదిక ఋషుల ఆచారం. సోమరసం ఇంద్రునికి, దేవతలకు ఆనందాన్ని కలుగజేస్తుంది. కనుకనే యజ్ఞంలో దీనికి ప్రముఖమైన స్థానం ఏర్పడింది. దేవతలకు సమర్పించిన తరువాత యజ్ఞం చేసేవారు కూడా సోమాన్ని పానం చేస్తారు.

**ఋతువులు :**

వైదిక సంప్రదాయం ప్రకారం రెండేసి నెలలు ఒక ఋతువు అవుతుంది. ఒక్కొక్క ఋతువులో ప్రకృతి ఒక్కొక్క తీరులో అలంకరించుకొని మనోహరంగా కనిపిస్తుంది. ఈ అంశాన్ని కూడా వైదిక ఋషులు స్పృశించారు.

**వామదేవుడనే ఋషి ఋతువులను ఇలా భావించాడు :**

వసంతం (చైత్ర - వైశాఖ మాసాలు) ఎంతో రమ్యంగా ఉంది. గ్రీష్మం (జ్యేష్ఠ - ఆషాఢాలు) సుందరంగా ఉంది. వర్షఋతువు (శ్రావణ - భాద్రపదాలు) మనోహరం. తరువాత వచ్చే శరదృతువు (ఆశ్వయుజ - ఫాల్గుణాలు) ఆహ్లాదాన్ని కలిగిస్తాయి.

**ఆచారాలు :**

ఆనాడు ఎన్నో ఆచారాలున్నట్లు సామసంహితద్వారా మనం తెలుసుకుంటున్నాం. ఆచారమంటే శౌచం; పరిశుభ్రత అన్నమాట. సూర్యోదయమయ్యేటప్పటికి చక్కగా స్నానంచేసి సూర్యోపాసనాది నిత్యకర్మలను చేస్తూ బాహ్యపరిశుద్ధితోపాటు అంతర పరిశుద్ధిని కూడ ఆనాటివారు పొందినట్లు, దానిద్వారా వారు ఎన్నో విఘ్నాలను పోగొట్టుకున్నట్లు ఈ సంహితలో కనబడుతుంది (పూ.4.5.6).

# అథర్వసంహిత
## (అథర్వణవేదం)

ఋగ్యజుస్సామలనే మూడు వేదాలు 'త్రయ' అనే పేరుతో చాలాకాలం ప్రసిద్ధిని వహించాయి. అప్పట్లో అథర్వవేదానికి వేదత్వాన్ని అంగీకరించినట్లు లేదు. ఋగ్వాదివేదాల్లాగా యజ్ఞకలాపంలో ఈ వేదం ఉపయోగించకపోవటమే దీనికి కారణం. ఇందులో చెప్పబడ్డ విషయాలు మానవుడు ఈ లోకంలో సుఖంగా బ్రతకడానికి ఉపయుక్తంగా ఉండేవి, పై పెచ్చు వ్యాధులను, శత్రువులను భూతాలను, క్రూరమృగాలను, మాయావులను నివారించడానికి స్తంభన, మోహన - మారణాది ప్రయోగాలు చేయడానికి ఇందులోని మంత్రాలు ఉపయోగపడుతున్నాయి.

**దేశం:**

ఈ సంహితకు యజ్ఞంలో ప్రాధాన్యం లేకపోవడంవల్ల, ఆ రంగంలో దీనికి ప్రచారం తక్కువ. అయితే పైప్పలాదశాఖ కాశ్మీర దేశంలో దొరకడంవల్ల కాశ్మీరదేశంలో దీని ప్రాదుర్భావాన్ని ఊహించవచ్చు. ఈ సంహితను సుమన్తుడు తన శిష్యుడైన కబంధునికి బోధించాడు. కబంధుడు మద్రదేశానికి సంబంధించినవాడు. శరతల్ప గతుడైన భీష్ముని సమీపంలో పైప్పలాదుడు, సుమన్తుడు ఉన్నట్లు భారతం (46.6.10) పేర్కొంటున్నది. కనుక కురుక్షేత్రప్రాంతం దీనికి ప్రచారభూమి అని అనుకోవడంలో తప్పులేదు.

**కాలం:**

ఋక్సంహితలోని విషయాలు కొన్ని అథర్వసంహితలోను అనువదింపబడినట్లు కనపడటంవల్ల ఇది ఋక్సంహితాప్రాదుర్భావానికి తరువాత ఏర్పడిందని పండితులు అభిప్రాయపడుతున్నారు.

**విషయం:**

అథర్వసంహిత ఆధ్యాత్మిక - ఆధిభౌతిక - ఆధిదైవిక విషయాలను వివరిస్తున్నది. ఈ సంహితలో శారీరక చికిత్సకు సంబంధించిన సూక్తాలు 144 ఉన్నాయి. ఈ సూక్తాల్లో మానవశరీరానికి సంబంధించిన ప్రతి అవయవం యొక్క స్వరూపమూ పేరుపేరునా అభివర్ణింపబడింది. 244 సూక్తాలలో రాజ్యానికి, రాజధర్మానికి సంబంధించిన అనేక విషయాలు చర్చింపబడ్డాయి. సమాజంలో ఉండే అనేక విషయాలతో సమాజ స్వరూపం 75 సూక్తాల్లో వివరింపబడింది. ఆధ్యాత్మిక విశేషాలు విపులంగా 86 సూక్తాల్లో విశదీకరింపబడ్డాయి. ఇంకా యజ్ఞయాగాదులను గురించి, దేవతలను

గురించి కూడా ఇందులో ఎన్నో విశేషాలు చెప్పబడ్డాయి. ఇతర సంహితలకంటే ఇందులో ఈశ్వరాస్తిత్వవాదం స్పష్టంగా కనబడుతోంది. ఇలా విభిన్నమైన అనేక విషయాలసమగ్రస్వరూపం మనకీ సంహితలో కనబడుతుంది.

అధర్వ వేదానికి సంబంధించిన శాఖలను గురించి అభిప్రాయబేధం ఉన్నది. పతంజలి తన మహాభాష్యంలో అధర్వవేదానికి తొమ్మిది శాఖలున్నట్లు పేర్కొన్నాడు.

1. పైప్పలాద 2. స్తౌద 3. మౌద 4. శౌనకీయ 5. జాజల

6. జలద 7. బ్రహ్మపద 8. దేవదశ

9. చారణావైద్యులనే పేర్లతో అవి తొమ్మిదని చెబుతున్నది. చరణ వ్యూహం యొక్క ఇంకొక పాఠం ప్రకారం

1. పిప్పల 2. శౌనక 3.దామోద 4. తోత్తయన

5. జాబాల 6. కునఖి 7. బ్రహ్మపలాశ 8. దేవదర్శి

9. చారణవిద్యలనే పేరుతో అవి తొమ్మిది.

పాంచ రాత్రంలో సుప్రసిద్ధమైన అహిర్బుధ్న్యసంహిత అధర్వవేదానికి అయిదు శాఖలున్నట్లు పేర్కొంటున్నది.

**ఇప్పుడు దొరికేవి:**

అందులో పైప్పలాద - శౌనకశాఖలు రెండు మాత్రమే ఇప్పుడు లభిస్తున్నాయి. అధర్వవేదపరిశిష్టంలో పైప్పలాదమంత్ర శబ్దంతో స్మరింపబడిన శాఖకే 'పైప్పలాదశాఖ' అనే ప్రసిద్ధి ఏర్పడింది. ఈ శాఖకు సంబంధించిన, భూర్జపత్రాల్లో వ్రాయబడ్డ ఒకే ఒక వ్రాత ప్రతి కాశ్మీరదేశంలో దొరకడంవల్ల దీనికి 'కాశ్మీరపాఠ' మనే గుర్తింపు కలిగింది. దీనిలో ఎన్నో పాఠభేధాలు, మార్పులు, చేర్పులు, మనకు కనబడతాయి.

రెండవది శౌనకశాఖ, దీన్ని ప్రామాణికపాఠంగా అందరు అంగీకరిస్తారు.

**సంహితావిభాగం:**

అథర్వసంహిత ఇరవై కాండలుగ విభజింపబడింది. అందులో 20వ కాండ తరువాత చేర్చబడినట్లు, 19వ కాండ కూడా మూలానికి సంబంధించింది కానట్లు పాశ్చాత్యపండితులఅభిప్రాయం. ప్రతి కాండం ప్రపాఠకాలుగా, అనువాకాలుగా, దశతులుగా, సూక్తాలుగా విభాగం చేయబడింది. ఈ సంహితలో (శౌనకశాఖ) 736 (730?) సూక్తాలు, 5918 మంత్రాలు ఉన్నాయి. అందులో సుమారు 1200 మంత్రాలు ఋగ్వేదంనుంచి

యథాతథంగా తీసుకోబడ్డాయి. అందులో చాలాభాగం పది-ఎనిమిది-ఒకటవ మండలాల్లోనుంచి, కొద్దిభాగం ఇతరమండలాల్లో నుంచి పరిగ్రహింపబడ్డాయి. ఇరవయ్యో కాండలో 143 ఋగ్వేదసూక్తాలున్నాయి. అందులో 12 సూక్తాలు తప్ప మిగతా సూక్తాల్లో ఋగ్వేదంలో ఉన్న (ఆనుపూర్వి) క్రమం కనపడదు. ఇతరకాండల్లో ఉన్న మంత్రాలు ఎంతో మార్పు చేయబడ్డాయి.

| కాండ సంఖ్య | సూక్త సంఖ్య | మంత్ర సంఖ్య | కాండ సంఖ్య | సూక్త సంఖ్య | మంత్ర సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | 35 | 153 | 11 | 10 | 367 |
| 2 | 36 | 207 | 12 | 5 | 304 |
| 3 | 31 | 231 | 13 | 4 | 188 |
| 4 | 40 | 324 | 14 | 2 | 139 |
| 5 | 31 | 376 | 15 | 18 | 220 |
| 6 | 142 | 454 | 16 | 9 | 103 |
| 7 | 123 | 186 | 17 | 1 | 30 |
| 8 | 10 | 293 | 18 | 4 | 283 |
| 9 | 10 | 313 | 19 | 72 | 456 |
| 10 | 10 | 350 | 20 | 143 | 941 |

**శాఖలు - దేశవ్యాప్తి:**

అథర్వవేదాన్ని మొదట సుమన్తుడు తన శిష్యుడైన కబన్ధునికి రెండుశాఖలుగా ఉపదేశించాడు. అతడా రెండు శాఖలను పథ్యాదేవదర్శులకు బోధించాడు. ఈ కబంధుడు మద్రదేశానికి సంబంధించిన వాడని ప్రతీతి. వాళ్లిద్దరి ద్వారానే మిగతా శాఖలన్నీ ప్రచారంలోకి వచ్చాయి.

ఋషులు, దేవతలప్రస్తావన ఇతర వేదాలలో మాదిరిగానే ఉంది.

**సాంఘీకాచారవ్యవహారాలు:**

ఋగ్వేదం మనకందించిన సామాజిక స్వరూపం కంటే కొంచం భిన్నంగా అథర్వవేదం ఆనాటి సాంఘికపరిస్థితుల్ని చక్కగా అభివర్ణిస్తుంది.

అథర్వ వేదంలో వ్యాధులను పోగొట్టే సూక్తాలు, కుటుంబానికి, సంతానానికి, చేసిన పాపాలనుంచి, దోషాలనుంచి విముక్తిని కలిగించే ప్రాయశ్చిత్తకర్మలు, కుటుంబాలమధ్య సఖ్యతను కలిగించే మంత్రాలు, గ్రామసభలలో ఐకమత్యంతో మెలగడానికి కావలసిన మంత్రాలు, ప్రేమకు,

వివాహానికి సంబంధించిన మంత్రాలు, ప్రేమవల్ల స్త్రీ పురుషులలో కలిగే పరోక్షమైన విరోధాలకు, అసూయలకు సంబంధించిన మంత్రాలు, భూత - ప్రేత పిశాచాలను, ఐంద్రజాలికులను, శత్రువులను వశపరచుకొనే మంత్రాలు రాజులకు రాష్ట్రశాంతిలోను యుద్ధంలోను ఉపయోగపడే మంత్రఖండికలు, ఇలా ఇంకెన్నో ఉన్నాయి. అందువల్ల వైదిక మానవులసంపూర్ణ జీవితస్వరూపాన్ని మనకందించే ఒక నిజమైన గనిగా అథర్వవేదాన్ని పేర్కొనవచ్చు.

ఇది కేవలం ప్రాచీనభారతీయులసాంస్కృతిక చరిత్రకు ఆధార గ్రంథంగా మాత్రమే విలువైనదిగా పరిగణింపబడటం లేదు; మంచి ఉత్సాహజనకమైన మానవజాతి శాస్త్రానికి **(Anthropology)** నిదర్శనమైన సాహిత్యంగా కూడ ప్రశంసింపబడుతున్నది. అథర్వ వేదం, అందులో ప్రతిపాదింపబడిన విషయాలను, దృక్పథాన్నిబట్టి ఋగ్వేదంకంటే చాలలౌకిక మైందిగా **(Secular)** పరిగణింప బడింది.

కుటుంబసభ్యుల్లో అభిప్రాయభేదాలు రావడం, అవి వారిలో విభేదాలు కలిగించి విడదీయడం సహజం. విభేదాలు రావడానికి కారణాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఎందుకంటే ఆ కారణాలు స్పష్టంగా తెలిసేంతవరకు ఆ విభేదాలను పోగొట్టుకోవడం చాలా కష్టసాధ్యమైన పని. ముఖ్యంగా ఐకమత్యాన్ని చెడగొట్టేది ద్వేషం. కాబట్టి ద్వేషాన్ని పోగొట్టుకోవాలని (3.30) అది కుటుంబంలో మంచి వాతావరణాన్ని సృష్టిస్తుందని అథర్వవేదంలో ఒక సూక్తంలో చెప్పబడింది (3.30.7).

పాముల, తేళ్ల విషానికి విరుగుడు వారికి తెలుసు (8.56) క్షయవ్యాధిని పోగొట్టడానికి గుగ్గిలాన్ని ఎక్కువగా వాడేవారు (19.38). రక్తస్రావాన్ని ఆపడానికి ఒక సూక్తం చెప్పబడినట్లు కనబడుతుంది (1.17.1) జుట్టు లేనివారికి చాలినంత జుట్టు పెరగడానికి మూడు సూక్తులు చెప్పబడ్డాయి (6.21.136.137). అలాగే నేత్రవ్యాధులను పోగొట్టడానికి (6.16), గర్భస్రావాన్ని ఆపడానికి (2.25.20.96.11.16), క్రిములను నాశనం చేయడానికి కూడ (92.31.32;4,37;5.23). అథర్వవేదంలో మంత్రాలున్నాయి. ఈ సందర్భంలో అపామార్గ (గాడిదగడ్డపాకు) పిప్పలి, పృష్ణిపర్ణి, రోహిణి, లాక్ష, అంజన మొదలగు ఔషధులు పేర్కొనబడ్డాయి.

అథర్వవేదంలో చాలా ముఖ్యమైన ఒక ఇంద్రజాలిక విశేషమే మంటే ఒక బొమ్మను సృష్టించి దాన్ని ముక్కలు ముక్కలుగా పగలగొట్టడం లేక తగులబెట్టడం. ఇది బొమ్మలను, ఆకారాల నమూనాలను, ఇంకా ఇతరమైన



వేదం మానవజాతిని సరియైన మార్గంలో పయనించే విధంగా చేయడానికి ఆ పరమాత్ముడు ఉపదేశించిన ఓ మంత్రం. భారతీయ సంస్కృతికి, విజ్ఞానానికి జీవన విధానానికి వేదాలు మూలం.

మన భారతీయ సంస్కృతి ఇప్పటికీ ప్రపంచంలో అత్యున్నతంగా గౌరవింపబడుతుందంటే అది అంతయు వేదం చేసిన మహత్కార్యం.

వివాహం వేదం నిర్వచించిన ఓ సుమహత్తర వ్యవస్థ. దీని ద్వారా ఏర్పడిన కుటుంబ వ్యవస్థ అనేది ప్రపంచంలో ఈ నాటికీ భారతీయులను ప్రత్యేకంగా నిలబెడుతున్నది. మానవుడు ప్రేమ, అభిమానం, ఆత్మీయత, అనురాగం, ఈర్ష్య, ద్వేషం, ప్రతీకారం లాంటి సమస్తము కుటుంబం నుండే నేర్చుకుంటాడు. నేటి, రేపటి ఎంతటి ప్రగతిశీల సమాజం అయినా కుటుంబ సంక్షేమం మీదనే ఆధారపడి ఉంటుంది.

మన భారతీయ ప్రాచీన సంస్కృతిలోని వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు చెబుతున్న మహోన్నత భావాలను ఏ కొద్దిమందో చదివి అర్థం చేసుకొని వారిదగ్గరే దాచుకోవడం వలన మన ప్రాచీన సంస్కృతి గురించి సామాన్యులకు తెలియకుండా పోతున్నది. ఇటువంటి సందర్భంలో మలహార్ రావు గారు, పోలీసు శాఖలో పనిచేస్తూ, నిరంతరం పనిలో పరుగెడుతూ కూడా పుస్తక పఠనంపై మక్కువ పెంచుకొని , ఎన్నో పుస్తకాలను చదివి తను చదివిన పుస్తకాలలోని విజ్ఞానాన్ని మన భారతీయ మహోన్నతిని చాలా సులభతరంగా సామాన్యులకు సైతం అర్థం అయ్యే రీతిలో 'మన సంస్కృతి' ద్వారా తెలియజేసే ప్రయత్నం చేయడం అపూర్వం.

ఇవే కాక, మహాత్ముల పలుకులను మననం (ధ్యానం) చేసుకొనే విధంగా, 'ఆణిముత్యాలు' తెలుగులో, ఇంగ్లీష్‌లో 'సెన్స్ ది ఎసెన్స్' ను మరియు నిత్య జీవితంలో మన జీవనం సాఫీగా సాగాలంటే ఉండాల్సిన లక్షణాలను ఏర్చి కూర్చిన 'జీవన కిరణాలు' వీరి ఇతర రచనలు.